అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 14-07-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 10 సంచిక: 145 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు + (వెబ్‌లో సోపతి) వెల: 8.00




మైండ్‌బ్లాక్..

సార్వత్రికం నుంచి బైపోల్స్ వరకు.. రాలుతున్న కమలం

- ఉప ఎన్నికల్లో ఇండియా బ్లాక్ హవా
- 13 స్థానాల్లో 10 చోట్ల జయభేరి
- ఎన్డీఏకు దక్కింది రెండే..మరోచోట స్వతంత్ర అభ్యర్థి గెలుపు

11లో..



విద్యార్థి దశ నుంచే
నైతిక విలువలు
డ్రగ్స్ నిర్మూలనకు యువత తోడ్పాటందించాలి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రాష్ట్రంలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో నైతిక విలువల బోధనకు కేరళ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో మాట్లాడుతూ డ్రగ్స్, తదితర మహమ్మారిల నుంచి విద్యార్థులను దూరంగా ఉంచేందుకు మోరల్ పోలీసింగ్ ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు. ఇందుకు ...11లో

అసెంబ్లీ సమావేశాల్లో
జాబ్‌క్యాలెండర్
యూపీఎస్సీ తరహాలో విడుదల చేస్తాం

- మార్చి 31 నాటికి ఖాళీల గుర్తింపు, జూన్ 2 నాటికి నోటిఫికేషన్లు
- డిసెంబర్ 9 నాటికి నియామకాలు పూర్తి చేస్తాం
- ప్రణాళికాబద్ధంగా డీఎస్సీ, గ్రూప్స్ పరీక్షలు
- నోటిఫికేషన్ల ప్రకారమే నిర్వహిస్తాం
- వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టం
- ఈ ఏడాది నుంచి సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు
- బకాయిల బాధ్యతలు మంత్రి శ్రీధర్‌బాబుకు అప్పగింత
- ఆర్థిక సమస్యలున్నా ఒక్కోటి పరిష్కరిస్తూ ముందుకెళ్తాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో/సిటీబ్యూరో

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) తరహాలో జాబ్ క్యాలెండర్‌ను రూపొందించి పక్కాగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ సహా వివిధ శాఖల్లో ఖాళీలను గుర్తించి వాటిని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భర్తీ చేసే యూపీఎస్సీ విధానాన్ని అధ్యయనం చేశామన్నారు. పూర్తి పారదర్శకతతో నిర్దిష్ట కాలంలో ఉద్యోగాలను భర్తీ చేసే విధంగా జాబ్‌క్యాలెండర్‌ను అసెంబ్లీ సమావేశాల్లోనే విడుదల చేస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 'నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య'అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని జేఎన్టీయూ హైదరాబాద్‌లో కాలేజీ యాజమాన్యాలతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 31 నాటికి ఖాళీ పోస్టులను గుర్తిస్తామనీ, జూన్ రెండు నాటికి నోటిఫికేషన్లను జారీ చేస్తామనీ, డిసెంబర్ తొమ్మిది నాటికి నియామకాల ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఎలాంటి అనుమానమూ అక్కర్లేదనీ, ఈ విద్యాసంవత్సరం నుంచి సకాలంలో వాటిని చెల్లించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఈ ఏడాది చెల్లించే విధంగా ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానన్నారు. రకరకాల పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలు మారి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకు పోయాయని చెప్పారు. పాత బకాయిలపై ఎలా ముందుకెళ్లాలనే అంశాన్ని పరిష్కరించే బాధ్యత ...2లో

జేఎన్టీయూహెచ్‌లో నాణ్యమైన విద్యపై యాజమాన్యాలతో సమావేశం

హైదరాబాద్‌లో
గ్లోబల్ ఏఐ సదస్సు
సెప్టెంబర్ 5,6 తేదీల్లో నిర్వహణ లోగోను ఆవిష్కరించిన సీఎం



వివరాలు 11లో

కాంగ్రెస్ గూటికి ఎమ్మెల్యే
అరికెపూడి గాంధీ
కండువా కప్పిన సీఎం రేవంత్‌రెడ్డి



వివరాలు 11లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం జులై 14, 2024 www.navatelangana.com

బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామ స్టేజీ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాదగోని కొండయ్య, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ మండల నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని నాయకుని తండాలో శనివారం గర్భిణులు, బాలింతలకు సీజనల్ వ్యాధులపై డాక్టర్ రతన్ స్టెఫి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్‌లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రతన్ స్టెఫి, ఎఎన్ఎం సి.హెచ్. ప్రమీల, ఆశా వర్కర్ విజయ, గర్భిణీలు,బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

కమ్మేస్తున్న... కరువు మబ్బులు



వర్షాలు కురవక పంటలు వాడుబడుతున్నాయి... మరోవైపు పశుగ్రాసం కొరత వేధిస్తోంది. జూన్ లో మొదలైన ఖరీఫ్ ఈ నెల ఇప్పటివరకు చిరు జల్లులు మినహా పెద్ద వర్షం కురవలేదు. ఖరీఫ్ ఆరంభం నుంచి మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి .మండల వ్యాప్తంగా 35.7శాతం లోటు వర్షపాతం నమోదైంది. అడపాదడపా వారం పది రోజులకు ఒకసారి చిరు జల్లులు పడుతున్నాయి.అయినా పంటకు సరిపడా వర్షాలు పడకపోవడంతో మొలకెత్తిన పంట వాడు ముఖం పట్టాయి. వాటిని కాపాడుకునేందుకు రైతులు డ్రిప్పులు, స్ప్రింకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.



పెద్దవూర గ్రామంలో వాడుబట్టిన పత్తి మొలకలు

- విత్తనాలు వేశాక కురవని వర్షం
- వాడీపోతున్న పత్తి, కంది
- అప్పులు తెచ్చి బోర్లు వేసి డ్రిప్పులు, స్ప్రింకర్ల ద్వారా పత్తి మొక్కలను కాపాడు కుంటున్న రైతులు
- వేధిస్తున్న పశు గ్రాసం కొరత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో అప్పుడప్పుడు కురిసిన వర్షం కూడా కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడం.. ఎండల తీవ్రత పెరగడంతో పంటలు వాడు ముఖంబట్టాయి. పెద్దవూర, చలకుర్తి, కొత్తలూరు, వెల్మ గూడెం, తుంగతుర్తి, పులిచర్ల ,పోతునూరు. దాదాపు మండలంలోని అని గ్రామాల్లో అంతంత మాత్రాన వర్షాలు పడ్డాయి. ఉన్న కొద్దిపాటి తేమ కూడా ప్రస్తుత ఎండ తీవ్రతకు ఆవిరైపోతుంది. దీంతో పత్తి , కంది,పెసర , మినుం పంటలు పెరుగుదల అంతంత మాత్రమే ఉంది. రైతులు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి బోర్లు, వేసి స్ప్రింకర్లు వేసి అతి కష్టం మీద పత్తి చేలను కాపాడు కుంటున్నారు.



నాయిన వాని కుంటలో డ్రిప్పుల ద్వారా పత్తి చేలను కాపాడుకుంటున్న అన్న దాతలు

రైతు భరోసా కూడా రాదాయే..

ఓ వైపు వర్షాలు లేక కలవరానికి గురవుతున్న రైతులకు రైతు భరోసా కూడా ఖాతాలో జమ కాకపోవడంతో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలలో ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ దాదాపు 45 రోజులు పూర్తవుతున్నా ప్రభుత్వం పెట్టుబడి కింద ఇచ్చే సహాయం కూడా సమీక్షలు సమావేశాలు పేరుతో ముందుకు సాగదీయడంతో రైతు భరోసా ప్రభుత్వం ఎప్పుడు విడుదలచేస్తుందా అని రైతులు ఎదురుచూపు చూస్తున్నారు.

భారంగా మారనున్న పశుపోషణ

మామూలుగా అయితే తొలకరి నుంచి కొండల్లో బీడు భూముల్లో పచ్చిక అభివృద్ధి చెందుతుంది ఎద్దులు పశువులను మేపడానికి బయటకి తరలిస్తారు ఖరీఫ్ ప్రారంభమై నెలన్నర ముగుస్తున్న అనేక గ్రామాల్లో కొండలు, బీడు భూముల్లో పచ్చిక ములవలేదంటే కరువు పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహించవచ్చు .ఇప్పటికీ పశువులకు ఎండు గడ్డిని వినియోగిస్తున్నారు.చెరువులు అడగంటాయి. చుక్క నీరుకూడా లేని చెరువులు మండలంలో అనేకం ఉన్నాయి. నాయిన వాణికుంట, తుంగతుర్తి, పెద్దవూర, సంగారం, పోతునూరు, వెల్మగూడెం పినవూర గ్రామాల్లో చెరువులు , కుంటలన్ని వెలవెలబోతున్నాయి. పశువులకు తాగడానికి కూడా మీరు కరువై రైతులకు పశుపోషణ పెను భారంగా మారనుంది.

బోరు, స్ప్రింక్లర్లకు 4 లక్షలు

రైతు, ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి.. తుంగతుర్తి

నాలుగు ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటాను. వర్షం మాత్రం కురుస్తలేదు. మొలకలు ఎండిపోతుండటంతో 4 లక్షలు అప్పులు చేసి రెండు బోర్లు వేసి స్ప్రింక్లర్లతో నీరు అందిస్తున్నా. రోజూ వాన కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ఈ ఏడాది కూడా వర్షాలు సక్రమంగా కురుస్తాయో లేదో అన్న అనుమానం కలుగుతోంది.

ముమ్ముందు వ్యవసాయం కష్టమే

కల్లూరీ వెంకటేశ్వర్ రెడ్డి, బోనూతల

వర్షాకాలంలో కూడా భానుడి ప్రతాపం వర్షాలు కురవకపోవడంతో పంటలు వాడిపోతున్నాయి. ప్రతిరోజు ఆకాశం మేఘావృతం కావడంతో వర్షం కురుస్తుందని నిత్యం ఆకాశాన్ని చూస్తున్నాం. పత్తి, కంది, పెసర విత్తనాలు మొలక దశలో పంట ఉంది. దాన్ని కాపాడుకోవడం భారంగా ఉంది.బోర్లు తగ్గడం తో తోటలు కూడా వాడుబడుతున్నాయి.

-గొర్రెల మేకల పశు గ్రాసం కొరకు కుఇబ్బందులు పడుతున్నాం

మేకల కాపరి రొంపే లక్ష్మయ్య, నాయినవానికుంట

స్థానికంగా గడ్డి లభ్యత లేదు. అటవీ ప్రాంతాల్లోకి గొర్రెలు, మేకలను రానివ్వరు. మేత కోసం అడవిలోకి గొర్రెలు, మేకలు తీసుకెళ్లిన పచ్చిక కోసం వెంపర్లాడుతున్నాయి. మట్టిని జీవాలు నాకడంతో జబ్బుల బారిన పడుతున్నాయి.వర్షాలు కురవ కుంటే మేకలు, గొర్ల మేతకు ఇబ్బందే.

మరో వారం రోజుల్లోపు వర్షాలు వస్తే పర్వాలేదు : ఏఓ సందీప్

ప్రస్తుతం అడపదడప కురిసిన వర్షాలతో పత్తి విస్తీర్ణం ఆశాజనకంగానే ఉంది. అక్కడక్కడ వాడుబాడుతున్నాయి.అయితే మరో వారం రోజుల్లోపు వర్షాలు వస్తేనే ప్రస్తుతం ఉన్న పంటలు గట్టెక్కుతాయి. కొన్ని మండలాల్లో పత్తి మొలకలు వాడిబోతున్నాయి.ఈనెల 15వ తేదీ వరకు పత్తి విత్తనాలు వేసేందుకు అవకాశాలు ఉన్నాయి. వరి నాట్లు ఆగస్టు వరకు వేసుకోవచ్చు.కంది కూడా ఈ నెలలో వేసుకోవచ్చు.

ఆర్టీసీ బలోపేతానికి చర్యలు

- నార్కట్ పల్లి డిపోకు పునర్ వైభవం
- రాష్ట్ర రవాణా, బీసీసంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్

నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నష్టాలలో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బస్సు డిపోలో నల్లగొండ హైదరాబాద్‌కు ఒక ఏసీ బస్సును, 4 డీలక్స్ బస్సులను, అలాగే పల్లె వెలుగు బస్సును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను, కార్మికులను సంరక్షించేందుకు నూతన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నదని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన 48 గంటలలోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. నల్గొండ జిల్లాకు వచ్చే దసరా నాటికి 30 డీలక్స్ బస్సులు, మరో 30 ఎక్స్ ప్రెస్ బస్సులను మంజూరు చేస్తామని, అలాగే హైదరాబాద్, తిరుపతి లకు ఏసీ బస్సులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయని, 645 బస్సులు రెండు లక్షల 55000 కిలోమీటర్ల ప్రయాణించి, 3 లక్షల మంది ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోకి వచ్చే నార్కట్ పల్లి బస్సు డిపోకు పునర్ వైభవాన్ని తీసుకొచ్చి అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమంలో భాగంగా 21 శాతం డీఏను ఇచ్చామని, 280 కోట్ల బకాయిలలో 80 కోట్లు ఇదివరకే ఇచ్చామని తెలిపారు. రూ. 200 కోట్లు ఈ నెలాఖరునాటికి వారి ఖాతాలలో జమ చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీలో నూతనంగా 3035 ఉద్యోగాలను భర్తీచేయనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని, 60 నుండి 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. టీజీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. హైదరాబాద్ తర్వాత ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, 35 లక్షల జనాభాను కలిగి అతి పెద్ద జిల్లా గా నల్గొండ ఉందని, అందువల్ల నల్గొండ జిల్లాకు ప్రత్యేకంగా 25 బస్సుల తో పాటు, నార్కెట్ పల్లి ఆర్టీసీ డిపోకి పునర్ వైభవం తీసుకురావాలని, ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తానికి 100 బస్సులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్, డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'గృహజ్యోతి' దరఖాస్తుల నమోదులో పొరపాట్లను సరి చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ కోసం గృహ జ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న అనేకమంది అర్హులకు నేటికీ అమలు కావడం లేదని, అందులో పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు వివరాలను నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం చేసిన తప్పుల కారణంగానే పెద్ద సంఖ్యలో అర్హులకు ఉచిత విద్యుత్ అందడం లేదని పేర్కొన్నారు. ప్రజాపాలన సందర్భంగా చేసుకున్న దరఖాస్తులోని వివరాలను తక్కువ సమయంలో హడావుడిగా నమోదు చేయడం కారణంగా అనేక తప్పులు జరిగాయని తెలిపారు. దీనివల్ల నిజమైన లబ్ధిదారులు చాలా నష్టపోతున్నారని తెలిపారు.. తప్పులను సరిచేసే ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో లబ్దిదారులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండటం లేదని పేర్కొన్నారు. తప్పులను సరిచేసి నిజమైన లబ్దిదారులకు ఉచిత విద్యుత్ అందించే చర్యలు తక్షణమే చేపట్టాలని పేర్కొన్నారు.

భారీగా గంజాయి పట్టివేత

- 140.5 కిలోల గంజాయి, రెండు వాహనాలు స్వాధీనం
- మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా దేవరకొండ నుంచి మిర్యాలగూడ మీదుగా రెండు వాహనాల్లో గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వీరి వద్ద 140.585 కిలోల గంజాయి దీని విలువ 35 లక్షలు, రెండు వాహనాలు స్వాధీన పర్చుకునట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణకేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలానికి చెందిన నుణావత్ జగన్, మంచ్య నాయక్, అంగోతు నాగరాజు, బానోతు సాయి, భూక్యా రాములు ముఠాగా ఏర్పడి దేవరకొండ పరిసరాల నుంచి రెండు మహీంద్రా వాహనాల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. వాహన తనిఖీలు చేస్తున్న మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులకు పట్టుబడ్డారు. రెండు వాహనాలు తనిఖీ చేయగా 140.585కిలోల గంజాయి దొరికింది. తనిఖీలు చేస్తున్న క్రమంలో నలుగురు నిందితులు పారిపోగా భూక్యా రాము ఒక్కడే పట్టుబడ్డాడు. . అతన్ని అరెస్ట్ చేసి రెండు వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. నిందితులంతా పాత నేరస్తులే.

మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు

మాదకద్రవ్యాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్‌చంద్రపవార్ హెచ్చరించారు ముఖ్యంగా గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులకు చేస్తున్నట్లు తెలిపారు మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఇప్పటికి 23 మంది యువకులను పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. గంజాయి విక్రయించిన వారిపై పీడియాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి విక్రయించిన సేవించిన వారి వివరాలను పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ సమావేశం లో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, సీ ఐ లు సుధాకర్, జనార్దన్, నాగార్జున, వీరాబాబు, ఎస్ఐ లు రవి శ్రీను నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-నకిరేకల్

విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక కల్లు రామచంద్ర రెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ బీఆర్ఎస్ పాలనలో పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించి వేలాది మంది విద్యార్థుల చావులకు కారణమయ్యారని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకోసం కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించామన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ పేద మధ్యతరగతి విద్యార్థుల తరుపున ఆలోచించి తక్షణమే స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యలు పరిష్కారం కావాలంటే ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థకు సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విధాన సమస్యలు పరిష్కారం కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పైన బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ప్రజసంఘా నాయకులు రాచకొండ వెంకన్న గౌడ్, కృష్ణా , ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ సైదా, కోరే రమేష్ ముస్కురవీందర్, బుడిగ వేంకటేష్ ,జగన్, నాయక్, జగదీష్ ,వీరన్న ప్రసన్న, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్, తరుణ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ హమాలీ కూలిరేట్లు పెంచాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆర్టీసీలో కార్గోలో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలకు కూలిరేట్లు, స్వీపర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ తెలంగాణ అల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య శనివారం నల్గొండ ఆర్టీసీ డిపోలో నూతన బస్సుల ప్రారంభోత్సవానికి వచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏఎన్ఎల్ పార్సెల్ సర్వీస్ నిర్వహించిన సందర్భంలో ఎగుమతి, దిగుమతులకు రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచేవారని తెలిపారు. కార్గో ఏర్పడి నాలుగేండ్లు అవుతున్నా పెంచకపోగా ప్రస్తుతం ఇస్తున్న రేట్లు ను ఆన్లైన్ పేరుతో తగ్గించారని పేర్కొన్నారు. స్వీపర్లుగా పనిచేస్తున్న మహిళలకు వేతనాలు పెంచాలని, వారాంతపు సెలవులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్టా శంకరయ్య, కార్యదర్శి కొంక అంజయ్య, కోశాధికారి నీలం నరసింహ మహిళా స్వీపర్లు దనమ్మలక్ష్మీ, శైలజ పాల్గొన్నారు.



ముసీ కుడి కాలువకు నీరు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు మూసి ప్రాజెక్టు కుడికాలువకు నీటిని విడుదల చేయాలని కేతపల్లి మండలంలోని మూసీ కుడికాలువ ఆయకట్టు రైతులు శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు. రైతు ప్రతినిధులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టులో సరిపోయేంత నీరు ఉన్నందున వానాకాలం సీజన్ ఆయకట్టుకు ముందస్తుగా నీరు అందించినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సానుకూలంగా స్పందిస్తూ నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి పరిశీలించి చెప్తానన్నారు. ఈ కార్యక్రమంలో మూసీ కుడి కాలువ మాజీ నీటి సంఘం చైర్మెన్‌లు నంద్యాల సోమిరెడ్డి, మందడి వెంకట్రాంరెడ్డి ,జూలకంటి వెంకట్‌రెడ్డి రైతు ప్రతినిధులు గుత్తా మధవరెడ్డి ,బడుగుల నరేందర్ యాదవ్ , మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

- రవీందర్‌నగర్‌లో పచ్చదనం పరిశుభ్రత



నవతెలంగాణ-మిర్యాలగూడ

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ అన్నారు.శనివారం పట్టణంలోని 10వ వార్డు రవీంద్ర నగర్, సీఐటీయూ కార్యాలయం అతిథి హోటల్ బ్యాక్ సైడ్ లో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా వార్డుపై దృష్టి సారించి దగ్గర ఉండి వార్డు పరిశుభ్రత కార్యక్రమం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ దోమల బారిన పడకుండా ఎలాంటి వ్యాధులు సోగకుండా వార్డు ప్రజలందరికీ మంచి వాతావరణం అందించాలని కోరారు. ప్రత్తి గడపగడపకు తిరిగి వార్డు సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ దగ్గర ఉండి వార్డు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండలఅధ్యక్షులు మొహమ్మద్ గౌస్, బొమ్మగాని దుర్గయ్య, యువ నాయకులు దీక్షిత్, బీసీ సంఘం బీసీ సంఘం టౌన్ ప్రెసిడెంట్ అంజి, నీలం అంజి, భూపతి, విషయ ,కాంగ్రెస్ నాయకులు పుట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ -చండూరు

రామకృష్ణ ప్రజలకు చేసిన సేవలు మరువ లేనివని, ఆయన మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో తెలుసురి రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని శ్రీశైలం సందర్శించి నివాళులర్పించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) చురుకైన పాత్ర పోషిస్తూ, పేద ప్రజల కోసం ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రైతు కూలి పోరాటంలో ప్రజల కోసంముందుండి పోరాటం చేశారన్నారు. పార్టీ గ్రామ శాఖ సభ్యునిగా, రైతు కూలి సంఘం నాయకునిగా పని చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. నివాళు లర్పించిన వారిలో ఆ పార్టీ మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గట్ట గట్టుప్పల మండల కమిటీ సభ్యులు రాచకొండ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు శంకరప్ప, మాతంగి నరేందర్, అయితరాజు ఆంజనేయులు, మాటగోని జంగయ్య పాల్గొన్నారు.

నాగరాజుకు డాక్టరేట్

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన సామాజిక ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నాగరాజు శుక్రవారం హైదరాబాద్‌లో డాక్టరేట్‌ను అందుకున్నారు.ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవంలో నాగరాజుకు సామాజిక కార్యక్రమాల విభాగంలో డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రొఫెసర్ డాక్టర్ పీవీపీ అంజనికుమారి, ప్రొఫెసర్ డాక్టర్ చింతకుంట రామ్,మాణిక్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇంకా అనేక సామాజికసేవా కార్యక్రమాలను విస్తరిస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. డాక్టరేట్ అందుకున్న నాగరాజును గ్రామస్తులు అభినందించారు.

విద్యుత్‌స్తంభాన్ని మార్చి ప్రమాదాన్ని నివారించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం ఒక పక్కకు వంగి పక్కనే ఉన్న భవనాన్ని అనుకొని ఉందని దాన్ని వెంటనే మార్చాలని సామాజిక కార్యకర్త ఆకుల రాము శనివారం ఒక ప్రకటనలో విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఈ స్తంభాన్ని మార్చలేదని పేర్కొన్నారు.స్తంభం మీద విద్యుత్ సర్వీసులు కూడా చాలా ఎక్కువగా ఉండడం వల్ల అప్పుడప్పుడు సర్వీసు వైర్లు తెగిపడుతున్నాయన్నారు. విద్యుత్ అధికారులు ఇప్పటికైనా జాప్యం చేయకుండా ఇనుప స్తంభాన్ని మార్చి దాని స్థానంలో సిమెంట్ స్తంభాన్ని వేయాలని, లేనట్టయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

సొంతింటి కల... నెరవేరేనా?





- జిల్లాలో నత్తనడకన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు
- పూర్తయిన ఇండ్లను పంపిణీ చేయకుండా అధికారుల నిర్లక్ష్యం
- శిథిలావస్థకు చేరుతున్న నిర్మాణాలు
- యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు
- ఆశగా ఎదురుచూస్తున్న లబ్దిదారుల

జిల్లాలో గత ప్రభుత్వ హయాంలోమంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు కొన్ని సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయి. రెండు దఫాల ఎన్నికల్లో బీఆర్ఎస్ డబుల బెడ్ రూమ్ లను బూచిగా చూపెట్టి ఓట్లు దండుకుంది. కానీ వాస్తవానికి మాత్రం ఇండ్లు నిర్మించక పోవడంతో పాటు అరకొరగా పూర్తి అయినా ఇండ్లనైనా పంపిణీ చేయలేదు. దీంతో లబ్దిదారులు ఇండ్ల కోసం కండ్లలో వత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న దుస్థితి జిల్లాలో నెలకొంది.

నవతెలంగాణ-సూర్యాపేట

గత ప్రభుత్వ హయాంలో జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5424 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరయ్యాయి. ఇందుకు గాను 4264 ఇండ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు లభించడం జరిగింది. కాగా ఇందులో సూర్యాపేట నియోజకవర్గంలో 1900 ఇండ్లు మంజూరయ్యాయి.కాగా ఇందులో 1492 ఇండ్లు పూర్తి చేశారు. ఇందులో 375 ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఇక మిగిలిన 1117 ఇండ్లు పూర్తి చేసి రెండేళ్లకు పైగా గడుస్తున్నా లబ్దిదారులకు నేటికి కూడా పంపిణీ చేయలేదు. కోదాడ నియోజకవర్గంలో 1400 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 1214 పూర్తి అయ్యాయి. ఇందులో 320 ఇండ్లను లబ్దిదారులకు పంపిణీచేశారు. మిగతా వారు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో 724 ఇండ్లు మంజూరు కాగా 448 ఇండ్లకు టెండర్ ఫైనల్ చేశారు. వీటిలో 230 ఇండ్లు పూర్తి చేయగా ఒక్కటి కూడా పంపిణీ చేయక పోవడం గమనార్హం. హుజూర్ నగర్ నియోజకవర్గంలో 1400 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 175 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు టెండర్ ఫైనల్ చేశారు. ఇందులో 150 ఇండ్ల నిర్మాణం పూర్తి చేశారు.ఇక్కడ కూడా లబ్దిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది.

అరకొర డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం

ఒకవైపు అరకొరగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం తో పాటు వాటిని లబ్దిదారులకు ఇవ్వడంలో గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ అధికారులు చేస్తున్న జాప్యంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా అవి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. కానీ కాలక్రమంలో ప్రస్తుతం అవి విరిగిన తలుపులతో పాటు పగిలిన అద్దాలు, ట్యాంకుల అదృశ్యం తో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి దారుణంగా మారింది.ప్రస్తుతం వాటి పంపిణీలో ట్రబుల్ ఏర్పడింది.కొన్ని సంవత్సరాల కిందట నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పుడు పంపిణీ చేస్తే రిపేర్ల భారం ఎవరిపై పడుతుందో అనే ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేస్తారా లేద అప్లికేషన్ల వరకే పరిమితం చేస్తారా అనే అనుమానాలు లబ్ధిదారులలో వ్యక్తమవుతున్నాయి.



సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు...

జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి గతంలో అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. డబుల బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఏండ్లుగడుస్తున్నా లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయలేదు. ఈ క్రమంలో పూర్తి అయినా ఇండ్లలో తలుపులు, కిటికీలు పూర్తిగా శిథిలావస్థకు చేరగా ఫ్లోరింగ్ చెడిపోవడంతో పాటు కిటికీల ఊచలను దొంగలు ఎత్తుకెళ్లడం జరిగిన విషయం తెల్సిందే. ఇకపోతే జిల్లా కేంద్రంలోని కేసారం వద్ద నిర్మించిన 384 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి రెండేళ్లకు పైగా గడుస్తున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ ప్రాంతమంతా పిచ్చి మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా మారింది. ఇండ్లు పూర్తి చేసి పంపిణీ చేయకపోవడంతో కొందరు డబుల్ బెడ్ ఇండ్ల తాళాలు పగలగొట్టి అందులో రోజుల తరబడి ఉంటుండడంతో వారికి అధికారుల నచ్చజెప్పి పంపించేస్తున్నారు. మరో పక్క విరిగిన తలుపులను వదిలి వేయడంతో గదులను మందుబాబులు అడ్డాగా మార్చుకున్నారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు అవి అడ్డాగా మారాయి. అస్తవ్యస్తంగా ఉన్న ఇళ్లకు రిపేర్లు చేసి ఇస్తారో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పైప్ లైన్, కరెంట్ సరఫరా పనులు తదితర పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరమ్మతుల కోసం కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తుండగా అందుకు వారు ససేమిరా అంటున్నట్లు తెలిసింది.ఈ క్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కేసారం పేజ్ 1 వద్ద నిర్మితమైన డబల్ ఇండ్లను పరిశీలించి వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరుతూ రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. మరి ఈ నేపథ్యంలో తమకు త్వరలోనే డబల్ బెడ్ రూమ్ ల పంపిణీ లో ఎలాంటి ట్రబుల్ లేకుండా అందుతాయని లబ్ధిదారులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఇండెల్ మనీ ప్రయివేటు లిమిటెడ్‌లో మోసం

- వినియోగదారుల లోన్ పై అధిక వడ్డీకి మరో లోన్ తీసుకున్న మేనేజర్
- గోల్డ్ లోన్ తీసుకున్నది 18 లక్షలు వడ్డీతో 30 లక్షలకు చేరిన వైనం
- వడ్డీ మితిమీరి వేలానికి వచ్చిన బంగారం, లబో దిబో అంటున్న బాధితులు
- విచారణ చేసి న్యాయం చేయాలంటున్న భాదితులు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజల అవసరాలను వారి బలహీనతను ఆసరాగా చేసుకున్న ప్రయివేట్ గోల్డ్ లోన్ సంస్థలు భారీ కుంభకోణాలకు పాల్పడుతూ వినియోగదారుల నోట్లో మట్టి కొడుతున్నాయి. అలాంటి సంఘటన జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉన్న ఇండల్ మనీ ప్రయివేట్ లిమిటెడ్ లో శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం....పట్టణానికి చెందిన బాధితుడు బుర్ర శ్రీనివాస్, సరస్వతి దంపతులు 15 నెలల క్రితం బ్యాంకులో బంగారాన్ని తాకట్టుపెట్టి రూ.18 లక్షలు 1.10 పైసల వడ్డీకి లోను తీసుకున్నారు. కొద్ది రోజుల తర్వాత గోల్డ్ లోన్ సంస్థ మేనేజర్ సంస్థలో ఉన్న నిబంధనలు తెలుసుకొని పెట్టిన బంగారంపై అధిక వడ్డీకి మరికొంత డబ్బు తీసుకోవచ్చని రూ 2.50 పైసల వడ్డీకి మరో రెండు లక్షల రూపాయలను వియోగదారులకు తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో తీసుకున్నాడు. ఇటీవల బాధితులకు బ్యాంకు నుంచి పెద్ద ఎత్తున డబ్బు కట్టాల్సి ఉందని డబ్బు వెంటనే కట్టాలని లేని పక్షంలో తమ బంగారం వేలానికి వెళుతుందని నోటీసులు వస్తుండడంతో హుటాహుటిన హైదరాబాదులో ఉన్న బాధితులు సూర్యాపేటలోని గోల్డ్ లోన్ సంస్థ కార్యాలయానికి వచ్చారు. అక్కడ వారికి తెలిసిన విషయాలతో ఖంగు తిన్నారు. గోల్డ్ లోన్ సంస్థ మేనేజర్ తమకు చెందిన సంతకాలను ఫోర్జరీ చేసి అధిక వడ్డీతో డబ్బు తీసుకోవడంతో 30 లక్షల వరకు లోన్ పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తీసుకున్న 18 లక్షలు కాకుండా గోల్డ్ లోన్ సంస్థ మేనేజర్ తీసుకున్న 2 లక్షలతో మొత్తం 15 నెలలకు తొమ్మిది లక్షల వడ్డీ అయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం సెంటిమెంటు కావడంతో చేసేదేమీ లేక మరింత అధిక వడ్డీకి లోను రెన్యువల్ చేసుకొని 7 లక్షల రూపాయలు చెల్లించామని వాపోయారు. మరో మూడు లక్షలు చెల్లించాల్సి ఉందని అది చెల్లించకుంటే బంగారం వేలానికి పోతుందని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు తెలియకుండా రుణంపై అధిక వడ్డీకి మరో రుణం తీసుకున్న గోల్డ్ లోన్ సంస్థ మేనేజర్ పై తగిన విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై సంస్థ జోనల్ మేనేజర్, ఏరియా మేనేజర్ లు సూర్యాపేట సంస్థ మేనేజర్ ఫోర్జరీ సంతకాలు చేసింది వాస్తవమేనని అంగీకరించారని ఆమె పై చర్యలు తీసుకుంటామని అంటున్నారే తప్ప తమ డబ్బులు ఇస్తామని చెప్పడం లేదని బాధితులు పేర్కొంటున్నారు.తమ డబ్బు ఇవ్వాలని మేనేజర్‌ను ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వకుండా సంస్థ నుంచి పారిపోయాడని మండిపడ్డారు. ఒకవేళ ఏ తప్పు చేయకుంటే ధైర్యంగా సమాధానం చెప్పి ఉండేవాడని పేర్కొన్నారు.ఇదే విషయమై మరి కొందరు బాధితులు సంధ్య, అన్నపూర్ణలు మాట్లాడుతూ సంస్థలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని వినియోగ దారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విడతలవారీగా తీసుకున్న లోన్లకు విడతల వారీగా డబ్బు చెల్లిస్తామంటే ఒప్పుకోవడం లేదని అన్ని కలిపి కడితేనే బంగారం బయటకు పంపిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయమై ఉన్నత అధికారులు స్పందించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

58 ఏండ్లు నిండిన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

58 ఏండ్లు నిండి వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకూబ్ అన్నారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 2021 ఫిబ్రవరిలో 8000 మంది దరఖాస్తు చేసుకుంటే మూడేండ్ల నుండి కొత్త పెన్షన్ లేక చాలామంది వితంతువులు, వికలాంగులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కొత్తపెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా రామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ ఇన్‌చార్జిగా సాలే రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి స్టాలిన్ అంబేద్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు అందరి అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్షులు పగిడిమర్రి బాబురావు ఆదేశాలతో సాలే రామారావును నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు చింతల రమేశ్, మోతే మండలఇన్‌చార్జి కాంపాటి వీరస్వామి,షేక్ హుస్సేన్, శ్రీనివాసాచారి,అంజిరెడ్డి, దుర్గారెడ్డి,వేముల నాగేశ్వర్‌రావు, నాగ, సక్రు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం దొంగిలించిన వ్యక్తి పై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల

విద్యుత్ అధికారులకు తెలియకుండా విద్యుత్ స్తంభంను తీసుకెళ్లిన వ్యక్తి పై కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలి మామిండ్ల మడవ గ్రామ జూనియర్ లైన్మెన్ వాసంపల్లి లింగారెడ్డి పోలీసులను శనివారం కోరారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మామిల్ల మడవ గ్రామ బతకమ్మ ఘాట్ వద్దకు విద్యుత్ లైన్ సరఫరా కోసం స్తంభాలను వుంచగా తూర్పు తండాకు చెందిన భూక్యా రమేష్ బతకమ్మ ఘాట్ వద్ద వున్న విద్యుత్ స్తంభం దొంగతనంగా తీసుకెళ్లాడని అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి, సెలవు దినాలు రెండవ శనివారం, పండుగ దినాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై మండల జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాటలో విద్యార్థుల నమోదు కోసం తల్లిదండ్రుల ఇళ్లకు వెళ్లినప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ఎక్కువగా ఉంటాయని అడుగుతున్నారని నిబంధనలు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలన్నింటికి ఒకటే ఉన్నా జిల్లా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవడం మూలంగా ఈ దుస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోవడానికి ఇది కూడా ఒక కారణమేనన్నారు. ఇకనైనా మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు సెలవుదినాల్లో ప్ర యివేట్ పాఠశాలలను నడపకుండా చూడాలని కోరారు. కొన్ని పాఠశాలలు మొహరం బక్రీద్ వంటి పండుగల్లో సహితం పాఠశాలలో నిర్వహిస్తున్నాయని, అధికారులు అప్రమత్తమై ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలలను నడిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మొగిలిచర్ల రంగయ్య 12వ వర్ధంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి మొగిలిచర్ల రంగయ్య 12 వర్ధంతిని శనివారం నేరేడుచర్ల ఆరిబండి భవన్ సీపీఐ(ఎం) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల కేంద్రంలో ట్రాక్టర్ మెకానిక్‌గా తన జీవితాన్ని ప్రారంభించిన రంగయ్య నేరేడుచర్ల కేంద్రంలో సీపీఐ(ఎం) ప్రజాసంఘాల బలోపేతం కొరకు కృషి చేశారన్నారు.సీఐటీయూ రంగంలో, వృత్తిసంఘాలలో, రైతు సంఘంలో పనిచేస్తూ సీపీఐ(ఎం) సభ్యునిగా, టౌన్ కమిటీ సభ్యుడిగా, నేరేడుచర్ల సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. అనారోగ్యంతో మరణించి నేటికి 12 ఏండ్లవుతున్నా ఆయన ఆశయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, ఆనిగంటి మీనయ్య, నీలరామ్మూర్తి, ఎడ్ల సైదులు, సట్టు శ్రీను, ఎస్‌కె.బనిగి, సతీష్, శ్రీను పాల్గొన్నారు.

శివున్ని దర్శించుకున్న మహేశ్వరం జడ్జి

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి లక్ష్మీనరసి ంహున్ని మేళచెరువు మహేశ్వరం అడిషనల్ జూనియర్‌సివిల్ జడ్జి అపర్ణ, కోదాడ అడిషనల్ జూనియర్స్ జడ్జ్ కె. భవ్య కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరింటెండెంట్ తాటి విజయభాస్కర్‌రెడ్డి, జూనియర్ కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదానాయక్ పాల్గొన్నారు.

పెస్టిసైడ్ అండ్ ఫెర్టిలైజర్ అధ్యక్షునిగా వీరయ్య

నవతెలంగాణ-మోతే



పెస్టిసైడ్ అండ్ పెర్టి లేజర్ సంఘమునూతన అధ్యక్షునిగా మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన బయ్య వీరయ్యను శనివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఇలాంటి సమస్యలు వచ్చినపరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఉపాధ్యక్షులుగా ఇదే గ్రామానికి చెందిన మద్దిమధు ప్రధాన కార్యదర్శిగా బద్రిను ప్రధాన సభ్యులుగా ధారావత్ శ్రీనివాస్ రణబోతు వెంకటరెడ్డి తిరుమల వెంకన్న మందుల రాంబాబు ఏలూరు గిరిబాబును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం సభ్యులు ఎన్నికయ్యారు.

యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందుతూ మరికొంత మందికి ఉపాధి కల్పించేలా వ్యాపార రంగాల్లో రాణించాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక నిర్మల చర్చి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన భవ్య ఇంజన్ కార్బన్ క్లీనింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇంజన్ కార్బన్ క్లీనింగ్ చేయడంతో వాహనాలకు మైలేజ్ పెరగడంతో పాటు పికప్ పెరుగుతుందన్నారు. సూర్యాపేటకు నూతన టెక్నాలజీని నిర్వహకులు పోటు కిరణ్, నాగేశ్వర్ రావులు పరిచయం చేయడం అభినందనీయం అన్నారు. జిల్లా కేంద్రం వ్యాపార రంగాల్లో దినదినాభివృద్ధి చెందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కోతి గోపాల్‌రెడ్డి, నరేందర్ నాయుడు, ఇస్రారర్ అహ్మద్, సాయి నేత, రెబల్ శ్రీను,నిర్వహకులు పి వెంకటేశ్వర్లు, వసంతలక్ష్మీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

మందుల సామేలు పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి మార్కెట్‌యార్డులో ఆదివారం జరిగే అభివృద్ధి ప్రధాత తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పిలుపునిస్తూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు శాగంటి రాములు, సుంకరి జనార్ధన్, పేరాల వీరేష్, ధరావత్ జిమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య,తిరుమని యాదగిరి, హీరూ నాయక్, కిషట్ట నాయక్, బిక్షం నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నిలిచిపోయిన గ్రామాభివృద్ధి పనులు పూర్తి చేయాలని వినతి

నవతెలంగాణ-అర్వపల్లి

నిలిచి పోయిన గ్రామాభివృద్ధి పనులను పూర్తిచేయించాలని కోరుతూ జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పలువురు యువ కులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి పెద్ద అంబర్‌పేట్ క్యాంప్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. గ్రామంలో గల సీసీరోడ్లు తిరిగి మంజూరు చేయించాలని, గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ బాగుపరచాలని, విద్యాసాగర్ రావు వ్యవసాయ మార్కెట్ మిగిలిపోయిన పని పూర్తి చేసి ఓపెన్ చేయాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో గ్రామ ప్రజలు బింగి కృష్ణమూర్తి, సూతరపు అనిల్,నోముల నరేష్, గౌని వెంకన్న నసీరు, శివ, గణేష, బద్రి, సురేష్ తదితరులు ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.లక్ష ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల. పరిధిలోని మాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పంగా రాజు,, ఐదు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడు .అతనికి భార్య రాధిక ప్రస్తుత గర్బవతి , రెండు సంవత్సరాల వయసుగల ఇద్దరు పిల్లలు మనస్వి, వరుణ్ తేజ్‌లి ఉన్నారని విషయం తెలిసిన వెంటనే తక్షణ సహాయం కిందతెలంగాణ రాష్ట్ర రోడ్లు& భవనాలు , సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య ద్వారాలక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఆ పిల్లల చదువులు అంతా కూడా తానే చూసుకుంటానని ,అతని భార్య పిల్లలకి ప్రస్తుతానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కి , గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసి రెడ్డి సత్యనారాయణ రెడ్డి వడ్డే భూపాల్ రెడ్డిలి ,మాండ్ర గ్రామ శాఖ అధ్యక్షులు దొండ రమేష్. గ్రామ మాజీ సర్పంచ్ దొండ రమేష్ కొండపాక గూడెం మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ చౌడంపల్లి మాజీ ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు బండ శ్రీకాంత్ రెడ్డి , గుండు నరసింహ, పంగ రామలింగయ్య, యాట కృష్ణయ్య, యాట వెంకన్న, దొండ మచ్చ గిరి, దొండ అంజయ్య , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేట



పూసర్ల రజినీకాంత్ 17వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఖమ్మం రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద వారి మిత్ర బృందం సాజిత్ ఖాన్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాజిద్ ఖాన్,జ్యోతి కరుణాకర్ రజనీకాంత్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువజన నాయకుడు రజనీకాంత్ చనిపోయి 17 సంవత్సరాలు అయినప్పటికీ అందరి హృదయాలలో ఉన్నారని కొనియాడారు. ఖమ్మం రోడ్డు వద్ద గతంలో యూత్ ఆర్గనైజింగ్ చేస్తుండేవాడని పేర్కొన్నారు. చిన్నప్పటి నుండి తెలిసిన మిత్రుడు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల దూరమైనప్పటికీ మర్చిపోకుండా అతని పేరు మీద కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిత్ర బృందం ఉప్పల మధు, మీసాల ప్రసాద్, మెరుగు రమేష్, కనుకు ప్రసాద్, నెమ్మది సురేందర్, కనుక బిక్షం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త శ్రీనివాస్ మృతి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని తాడు వాయి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త రాగిశెట్టి శ్రీనివాస్(45) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన గ్రామ ంలోని సమస్యలను అధికారులు దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం కృషి చేశారు. ఆయన మరణం గ్రామానికి తీరనిలోటని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ అకాల మృతికి వివిధ పార్టీల నాయకులు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

ఆదివారం | జులై 14, 2024 | www.navatelangana.com

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు శనివారం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా గ్రామానికి చెందిన కొరకొప్పుల సత్తయ్య కాలు సర్జరీ కొరకు పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో వైద్యం ఖర్చులకు రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును యాదగిరిగుట్ట ఎమ్మెల్యే ఆఫీసులో అందజేశారు.ఈ కార్యక్రమంలో చొల్లేరు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డమీది శ్రీనివాస్‌గౌడ్, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్‌గౌడ్, దొంతిసారం నవీన్, అర్వోజు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ప్రమాద బాధితులను పరామర్శించిన భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం తుర్కుగుడెం గ్రామనికి చెందిన రాజు ఇటీవల తాడుచెట్టుపై నుండి కింద పడడంతో వారి కుటుంబాన్ని, టంగుటూరు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ చింతకింది వెంకటేష్ కుటుంబం ఇటీవల కారు యాక్సిడెంట్‌లో గాయాల పాలవ్వగా ఇరువురు కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో కోరికోపుల కిష్టయ్య, జూకటిఉప్పలయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రి ముందు పుట్టపాక చేనేత వస్త్ర ప్రదర్శన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షులు గుంటక రూప ఆధ్వర్యంలో హైదరాబాదులోని నారాయణగూడ పద్మశాలి భవనంలో చేనేత వస్త్ర ప్రదర్శన చేశారు.తాజా మాజీ సర్పంచ్ సామల భాస్కర్ పుట్టపాకలో మహిళలను వ్యాపారంలో ఉత్తేజం చేయుటకు ఫిక్కి వారి సహకారంతో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్‌ను ఏర్పాటు చేశారు.వ్యాపారంలో డిజిటల్ శిక్షణను నిర్వహించి,ఎగ్జిబిషన్ల ద్వారా అమ్మకాలను చేయిస్తున్నారు. పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ వారు ఉదయించిన వస్త్ర ప్రదర్శనలో చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామలభాస్కర్ మాట్లాడుతూ చేనేత కళాకారులు ఉత్పత్తి చేసిన వస్త్రాలు అమ్ముడుపోక ఇబ్బందులకు గురవు తున్నారని మంత్రి దృష్టికి తీసుకు పోయారు.చేనేత వస్త్రాలు అమ్ముకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఉచితంగా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రోత్సహించాలని మంత్రిని కోరారు.వస్త్ర తయారీకి అధిక పెట్టుబడి అవసరం ఉన్నందున చేనేత కళాకారులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని కోరారు. త్రిఫ్ట్ ఫండ్ పథకము, నూలు సబ్సిడీ నేరుగా బ్యాంకులో జమ చేయాలని కోరారు. రుణాలను మాఫీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ఎమ్మెల్సీ రమణ,కార్పొరేషన్ చైర్మెన్ అనిల్, తెలంగాణ ప్రాంతపద్మశాలిసంఘం అధ్యక్షులు కమర్తపుమురళి,గడ్డం జగన్నాథం,మాజీ జెడ్పీటీసీ బొల్ల శివశంకర్, కందగట్ల భిక్షపతి,గజంభగవాన్, తెలంగాణప్రాంత పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం పుష్పలత, పానుగంటి పద్మ,పానుగంటి వెంకట్రావు, సామల హర్షిత్ పాల్గొన్నారు.



మా గ్రామాన్ని కాపాడేదెవరు?

- కంపెనీ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కలుషిత నీరు తాగి మూగజీవాలు మృత్యువాత
- వలసలే దిక్కంటున్న గ్రామ ప్రజలు

నవతెలంగాణ-తుర్కపల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగపల్లిపరిధిలో విషపూరితమైన కెమికల్ కంపెనీలతోపాటు క్రషర్‌లు ఉండడంతో గ్రామ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు.ఒకపక్కన బాంబుల మోతతో,మరో పక్కన కెమికల్ వ్యర్థ రసానాలతో గ్రామమంతా దద్దరిల్లిపోతుందని కన్నీరుమున్నీరవుతున్నారు. కంపెనీలు పెట్టడంతో మా గ్రామానికి ఉపాధి లభిస్తుందని ఆశతో మా గ్రామానికి రానిచ్చామని, ఆ ఆశ కాస్త మాప్రాణాల మీదికే వచ్చిందని గ్రామాన్ని కాపాడేదెవరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మూడు కెమికల్ కంపెనీలు ఉండడంతో కంపెనీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాక నీరు చుట్టుపక్కల ఉన్న కుంటలోకి, చెరువులోకి చేరుతున్నాయి.పరిసర ప్రాంతం ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు గతంలో కూడా మండలం చుట్టూ ఉన్నా రసాయనిక కంపెనీల నుండి వెలువడే కెమికల్ నీటిని సేవించిన పాడిగేదెలు మృత్యువాత పడ్డాయని, విషయం తెలుసుకున్న రైతులు పలుమార్లు కంపెనీల ముందు మృత్యువాత పడిన మూగజీవాలను ఉంచి ధర్నా కార్యక్రమాలు చేపట్టారు.ఆ సందర్భంలో కంపెనీ యజమాన్యం నష్టపోయిన రైతులకు ఎంతో కొంత ముట్ట చెప్పి రాజీ కుదుర్చుకుంటున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తేనే కూడా కిలోమీటర్ల మేర రసాయనిక గంధాలు వీస్తుండటంతో అనారోగ్యానికి గురైన ప్రజలు ఆసుపత్రులు పాలేవుతున్నారన్నారు.పంట పొలాలు, పాడే రైతులు నష్టపోతున్నారని. ఇటువంటి సంఘటనలు ఎన్ని జరుగుతున్నా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. కెమికల్ కంపెనీలతో ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత అధికారులు మరి కొంతమంది అక్కడ వాలిపోవడం కంపెనీలయజమాన్యం అందించే ముడుపులు పుచ్చుకోవడం షరా మామూలుగా మారిందని విమర్శించారు.వెంటనే అధికారులు స్పందించి బొమ్మలరామారం చుట్టూ ఉన్న రసాయనిక కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, అధికారులు చర్యలు తీసుకోకపోతే తమకు వలసలే దిక్కంటున్న గ్రామప్రజలు.



కెమికల్ వ్యర్థాలపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల పరిశీలన

కలుషిత వ్యర్థ రసాయన నీటిని వదులుతున్న మండలంలోని రామలింగంపల్లి శివారులో పర్వ్య కంపెనీ పై గ్రామస్తుల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు నల్లగొండ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈపీ సురేష్‌బాబు, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా వెటర్నరీ అధికారి ఐలయ్య కంపెనీ పరిసరాలను సందర్శించి నీటి నమూనాలను సేకరించి, గ్రామస్తులతో బహిరంగ విచారణ నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు.రామయ్యచెరువులోకి కంపెనీ నుంచి రసాయన వ్యర్థాలను వదులుతున్నారని, దీని ద్వారా గ్రామంలోని రైతులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందని తెలియజేశారు.నెల కింద గ్రామానికి చెందిన రైతులు పాక భిక్షపతి, శ్రీనివాస్, మచ్చని సుమన్‌యాదవ్‌లకు చెందిన రెండు బర్రెలు, సుమారు 50 గొర్రెలు కలుషిత నీటిని తాగిమృతి చెందాయని తెలిపారు. గతంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు చెరువు నీటిని పరిశీలనకై తీసుకెళ్లిన రిపోర్ట్ ఇవ్వలేదని చెప్పారు. మూగజీవాల మృత్యువుకు కారణమైన కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు.పశువులు, గొర్రెలు మరణాలకు కలుషిత నీరు తాగడం వలన చనిపోయినట్లు పశు వైద్యాధికారులు తెలిపినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసు తీసుకెళ్లామన్నారు.కంపెనీ నుంచి పైపు ద్వారా వర్షాకాలంలో గుట్టల మీదుగా ప్రవహించే గౌతమ్ వాగులోకి రసాయన వ్యర్థాలు చేరి రామయ్య చెరువులోకి వస్తున్నాయన్నారు.గ్రామ జీవాల పెంపకందార్లు, పాడిరైతులకు ఆ నీరు మృత్యుగండంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డిపార్ట్మెంట్ ద్వారా వచ్చిన రిపోర్టు ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు అధికారులు హామీ ఇచ్చారు.

నష్టపరిహారం అందించాలి

పొల్యూషన్ ఉన్నతాధికారులు స్పందించకపోవడంతోనే పాడిగేదె మృతి చెందిందని. మృతి చెందిన గేదెకు నష్టపరిహారం అందించాలని చేతులెత్తి వేడుకున్నారు.కెమికల్ కంపెనీల నుండి వెలువడే వ్యర్థ రసాయనాలు కుంటలో చెరువులోకి వదులుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

కంపెనీయాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి
మచ్చని తిరుపతి- రామలింగంపల్లి గ్రామస్తుడు



కంపెనీల వల్ల నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందనుకున్నాం.కానీ కెమికల్ వదిలే వ్యర్థరసానాలతో పాటు ప్రమాదకరమైన ఖర్చుతో కెమికల్ నీరు గ్రామ చెరువులో కలవడం వల్ల మూగజీవులు మృత్యువాత పడుతున్నాయి. పంటపొలాలు బోరుబావులు నష్టపోతున్నాయి. గ్రామాల ప్రజలు కూడా అనేక రోగాల బారిన పడుతున్నారు.వెంటనే కెమికల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకున్నారు.



ప్రజలంతా రోగాల బారిన పడుతుండ్రు
రామలింగంపల్లి- ఎంపీటీసీ ఎర్వ హేమంత్‌రెడ్డి

మండలవ్యాప్తంగా ప్రధానంగా రామలింగంపల్లి,రంగాపురం గ్రామాలలో దుర్వాసన వెదజల్లే రసాయన పరిశ్రమలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి.పరిశ్రమలు వెదజల్లే దుర్వాసన వల్ల ప్రజలకు కిడ్నీ సంబంధిత, గుండె సంబంధిత రోగాలు వచ్చి అనారోగ్యకంగా మధ్యంతరంగానే ఊపిరి విడవాల్సి వస్తుంది. భూమిలోకి రసాయనాలు వదలడం వల్ల భూగర్భ జలాలు కలుషితమై పాడిపశువుల పాలు కలుషితమవుతున్నాయి.చర్మవ్యాధులు, శ్వాసకోశవ్యాధులు, చిన్నపిల్లల ఎదుగుదల వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.ఇది పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులకు కనిపించడం లేదు.పొల్యూషన్ సమస్యపై అనేకసార్లు పీసీబీ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా చర్యలు తీసుకోవాలి.వెంటనే చర్యలు తీసకోవాలి,లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశ్రమల ముందు, పీసీబీ కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తాం.

కేవీపీఎస్ శిక్షణా తరగతులను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హనుమకొండ జిల్లాకేంద్రంలో ఈనెల 15, 16,17వ తేదీల్లో కుల వివక్ష పోరాట సంఘం ,రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గ్యార అశోక్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వీఆర్వోల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పూర్వ గ్రామ రెవెన్యూ (వీఆర్వోల) సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు పూర్వ గ్రామరెవెన్యూ అధికారులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని కోరుతూ పూర్వ వీఆర్‌ఓలు మర్యాదపూర్వకంగా కలవగా, సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ పూర్వ వీఆర్వోల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, కొత్త రెవెన్యూ కోడ్‌లో పూర్వ రెవెన్యూ అధికారులకు అవకాశం కల్పిస్తామన్నారు.పూర్వ రెవెన్యూ అధికారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ,కోశాధికారి కే.శ్రీనివాస్, రాష్ట్ర,జిల్లా నాయకులు కృష్ణ,నర్సింహారెడ్డి, రమేశ్, అహ్మద్, ఉపేందర్,శంకర్,బాలయ్య,జహంగీర్ ఎల్లయ్య,యాదగిరి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌మీటర్ల నెంబర్ల సవరణకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యుత్ మీటర్ల నెంబర్ల సవరణ కొరకు ప్రజాపాలనలో మున్సిపల్ అధికారులకు దరఖాస్తులు అందజేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మండల కేంద్రంలో శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులో విద్యుత్ మీటర్ కనెక్షన్ నెంబర్‌ను ఎవరైతే తప్పుగా నమోదు చేసి ఉన్నా దానిని సవరణ చేసుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించలని కోరారు. అద్దెఇల్లు మారిన సమయంలో మీటర్ నెంబర్‌ను మార్చుకునేందుకు ప్రభుత్వం వారు సదుపాయం కల్పించారన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి సాయిరెడ్డి కృష్ణారెడ్డి (65) అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి పీఏసీఎస్ చందుపట్ల బ్యాంక్ చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి రూ. 30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డైరెక్టర్లు పెద్దింటి మల్లారెడ్డి, సంఘం సిబ్బంది, సీఈఓ దంతూరి నర్సింహ, మొలుగు నర్సింహా, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రాజాపేటకు చెందిన ఎలగందుల బుచ్చిరాములు కుటుంబానికి శనివారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. సాయమందించిన లక్ష్మణ్‌కు మృతుని కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, సున్నంబట్టి రాజు, పూస రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, కోయ బాలరాజు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, గౌట్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో తాజా మాజీ ఎంపీపీ మృతి

- సంతాపం వ్యక్తం చేసిన పలువురు నాయకులు

నవతెలంగాణ-గుండాల

గుండాల తాజా మాజీ ఎంపీపీ తాండ్ర అమరావతి (27) గుండెపోటుతో మృతి చెందారు.ఆమె భౌతికకాయాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత



మహేందర్‌రెడ్డి, బూడిదభిక్షమయ్యగౌడ్, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,భువనగిరి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎంఏ రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరుపు యాదగిరిగౌడ్, మధుసూదన్‌రెడ్డి సందర్శించారు. పూలమాలలేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి స్వగ్రామం మరిపడిగ కాగా గుండాల మండల కేంద్రంలోనే నివాసం ఉంటున్నారు. ఆమె తల్లి గారు దేవరుప్పుల మండలం మాదాపూర్ గ్రామం.2019లో పెళ్లైన కొత్తలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె బీఆర్ఎస్ నుంచి మరిపడిగ ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచి ఎంపీపీగా ఎన్నిక య్యారు. ఇటీవల పదవీకాలం ముగిసింది. చిన్నవయస్సు లోనే గుండె పోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, అభి మానులు కన్నీరుమున్నీరుగా విలపి ంచారు. ఆమె మృతి పట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధి కారులు సంతాపం తెలిపారు. శనివారం సాయంత్రం స్వగ్రామం మరిపడిగలో అంత్యక్రియలు నిర్వహించారు.

వలిగొండలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-వలిగొండ



వలిగొండ మండలకేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, మండలకార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.ఈ విషయమై శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 37 గ్రామపంచాయతీలతో జిల్లాలో వలిగొండ పెద్దమండలంగా ఉండడంతో పాటు విద్యుత్,వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం లేదన్నారు.దీంతో భువనగిరి జిల్లాకేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని,అదనపుభారం కూడా భరించాల్సి వస్తుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి వలిగొండలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శివర్గసభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం,మండల కమిటీ సభ్యులు కొండేకిష్టయ్య,కందడి సత్తిరెడ్డి, కవిడేసురేష్,దుబ్బ లింగం,నాయకులు దొడ్డి భిక్షపతి,రాధారపు మల్లేశం,జక్కారాఘవరెడ్డి,బండమీదిసుందరయ్య,చేగూరి నర్సింహ, మాడుగుల వెంకటేశం,మందుల యాదయ్య,ఏటెల్లి నర్సింహ, మంగపాండు,వేముల నాగరాజు,పోలేపల్లిస్వామి,బండమిది సత్తయ్య, జరుగుమల్ల శ్రీకాంత్,మైసోళ్ల నరేందర్, ఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వవైభవం తీసుకురావాలి

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలుగుదేశంపార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి తెలిపారు.శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల, మున్సిపల్ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించి, వారికి నియామకపత్రాలు అందజేశారు.అంతకుముందు ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ద్వారా శిక్షణ తీసుకున్న ఎంతో మంది వ్యక్తులు, అన్ని వర్గాల నాయకులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను పోటీలో నిలబెట్టి గెలిపించే విధంగా కృషిచేయాలని కోరారు.మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణాచారి, రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహా, మండలప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశంగౌడ్, నల్ల పర్వతాలుయాదవ్, జంగయ్యగౌడ్, సిలివేరు రాజు, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, తొర్పునూరి శ్రీనివాస్, తడక కోటేశ్వర్, గోవిందాచారి, కృష్ణతేజ, కంచర్ల మారయ్య, ఢిల్లీ కలమ్మ, గుమ్మడి అంజిరెడ్డి, యాట వెంకటేశం, బండారు శంకరయ్య, చెరుకు అశోక్‌గౌడ్, బోదుల గణేశ్ పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీని కలిసిన రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎంపీ చామలకిరణ్ కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.బొజ్జ సూర్య నారాయణరెడ్డి శనివారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ఎంపీకి సూచించారు. రాష్ట్రంలో ప్రయివేట్ డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులకు సంబంధించి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రాక, కళాశాల అద్దెలు చెల్లించలేక తీవ్రమైన దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారని వివరించారు. విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి తీసుకెళ్ళి ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ తప్పకుండా ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలల సాధకబాధకాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. పార్లమెంట్‌లో మాట్లాడి విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.





మొహర్రం మజ్లిస్ మాతం ఏర్పాట్లను పర్యవేక్షించిన డీసీపీ

నవతెలంగాణ-భువనగిరి

షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించే మొహర్రం మాతం, మజ్లిస్ (ధార్మికసభల) ఏర్పాట్లను భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర పర్యవేక్షించారు.శనివారం ఖాజీ మొహల్లాలోని బీబీకాఅశూర్ ఖానా, ఖిల్లా పీర్ల చావడీలను సందర్శించారు.10వ మొహర్రం ఈ నెల 17న మాతం ప్రదర్శన కొనసాగే ప్రదేశాలు పీర్ల చావడీలను పరిశీలించారు. హైదారాబాద్ చౌరస్తాలోని కర్బలా మైదానం, హజ్రత్ సొంటే పీర్‌దర్గాలను సందర్శించారు. ప్రశాంతవాతావరణంలో మాతం ప్రదర్శన కొనసాగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షియా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ రజాహుస్సేన్, సయ్యద్ కల్బేహుస్సేన్, అద్నాన్‌రజా, లయాఖ్‌అలీ,సయ్యద్ హైదార్ పాల్గొన్నారు.

'నారీశక్తి' మహిళల సామూహిక పారాయణం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చనా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ పెంట రజిత భాయి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అనిత, ఉప్పల స్వప్న తదితరులున్నారు.అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.



ఇంజ మహేశ్‌కు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జిగా ఎన్నికైన ఇంజ మహేష్ మాదిగను శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు బుడిగే పెంటయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఇంజ నరేష్, కాంగ్రెస్ మండల నాయకులు, గొల్లపల్లి రాంరెడ్డి, కోయ బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సందడి చేసిన జబర్దస్త్ నటులు అప్పారావు, వినోదిని



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో జబర్దస్త్ నటులు అప్పారావు, వినోదినిలు శనివారం సందడి చేశారు. పట్టణానికి చెందిన స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు మాతంగి శైలజ నివాసంలో జరిగిన ఓ శుభకార్యానికి వారు హాజరయ్యారు. జబర్దస్త్ చూసి అభిమానులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. అనంతరం ఆటాపాట నిర్వహించి అభిమానులను హుషారెత్తించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా మిగలండి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆపదలో ఉన్నవారికి రక్తం-ానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా మిగిలాలని డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ దగ్గుపాటి బాబురావు అన్నారు పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో మహిళా గర్భసంచి ఆపరేషన్ చేయించుకున్నారు. ఆమెకు బీ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా డీఎస్ఆర్ ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ చైర్మెన్ దగ్గుపాటి బాబురావు వెంటనే స్పందించి బీపాజిటివ్ రక్తదాత చక్రాల బొబ్బయ్యను సంప్రదించి కోదాడ బ్లడ్‌బ్యాంక్ వద్దకు పంపించి రక్తం సేకరించి ఆస్పత్రిలో ఉన్న మహిళకు అందించారు. ఈ సందర్భంగా మహిళ కుటుంబసభ్యులు డీఎస్ఆర్ ట్రస్ట్ చేస్తున్న రక్తదానం, సేవా కార్యక్రమాలను అభినందించారు.

జనం మెచ్చిన నేత.. మందుల సామేల్

తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేల్ గారి జన్మదినం సందర్భంగా...



మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు

నవతెలంగాణ-తిరుమలగిరి


నియోజకవర్గ చరిత్రలోనే 51వేలా 243 ఓట్ల భారీ మెజార్టీ అధికార పార్టీని ఒంటి చేత్తో మట్టికరిపించిన సామెల్ జనం మెచ్చిన నేత జనంకోసం పరితపించే నేత ఉద్యమకారులు మందుల సామేలు అని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ



రాములు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పుట్టినరోజును పురస్కరించుకొని నవతెలంగాణతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు నిస్వార్థ సేవ పరుడు, ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. 14 ఏండ్ల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన గడపగడపకు తిరిగి ఉద్యమాన్ని తీసుకుపోయి ప్రతి గ్రామంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. మందుల సామేలు అంటే తెలవని పల్లె లేదు. తెలియని తండా లేదు. తెలియని వాడలేదు. పట్టణం లేదు అందరికీ సుపరిచితుడే మందుల సామేలుతోనే తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం సాగిందన్నారు. ఆ నేపథ్యమే నేడు తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రలోనే 51వేలా 243 ఓట్ల మెజార్టీతో చరిత్ర సృష్టించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉద్యమ నేపథ్యంలో వచ్చిన గాదరి కిషోర్ కుమార్ కు రెండుసార్లు టికెట్ ఇవ్వడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సామిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో సర్వేలో సామేలుకు ఉన్న ప్రజాబలాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చిన రోజు స్వచ్ఛందంగా వచ్చిన వేలాదిమంది ప్రజానీకాన్ని చూసి నాడే కాంగ్రెస్ గెలుపు ఖాయమని రాజకీయ మేధావులు పరిగణించారన్నారు. సామేలు కు ఉద్యమ నేపథ్యం, సామాజికత, కాంగ్రెస్ పార్టీ అండ మూడు కలియడంతో అఖండ మెజార్టీతో నియోజకవర్గంలో ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మట్టి కరిపించారన్నారు. ఆయన నేతృత్వంలోనే తాను తిరుమలగిరి మున్సిపాలిటీలో గత పాలకులు చేస్తున్న ఆరాచకాలను నిర్మూలించాలని అవిశ్వాస తీర్మానంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నియమితులమయ్యామన్నారు. వారి సహకారంతో తిరుమలగిరి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో గెలిచిన కొద్ది మాసాల్లోనే కోట్ల రూపాయలకు పైగా నిధులతో సీసీ రోడ్లు, రోడ్ల నిర్మాణాలు, వాటర్ ట్యాంకులు, డ్రెయినేజీ, కళాశాలల మంజూరు, గురుకుల పాఠశాలల వసతులు కల్పిస్తూ 10 ఏండ్లు పాలించిన గత ప్రభుత్వం చేయలేని పనులు చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకులు జనం మెచ్చిన నేత, జనం కోసం పరితపించే నేత, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామేలుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి దిశగా తుంగతుర్తి నియోజకవర్గం, పట్టు వదలని విక్రమార్కుడు

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న



తుంగతుర్తి: వివిధ రంగాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాలని పేర్కొంటూ జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తం కుమార్ రెడ్డికి సుమారుగా రూ.3 వేల కోట్లతో, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు రోడ్ల నిర్మాణం కోసం 230 కోట్ల నిధుల మంజూరిరు కోసం ప్రతిపాదనలు తయారు చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అందజేశారని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న తెలిపారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ముఖ్యంగా సాగునీటి పరమైన వాటికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని.తుంగతుర్తి మండలం రుద్రమ చెరువుని రిజర్వాయర్‌గా మార్చడానికి పెద్ద మొత్తంలో కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న శ్రీరామ్‌సాగర్ రెండో దశ కాలువల లైనింగ్ కోసం రూ.270 కోట్లు, అడ్డగూడూరు మండలం ధర్మారం ప్రాంత చెరువుకు రూ.6 కోట్లు,ఆలేరు రివర్-కొండగడుపుల ప్రాంతాలకు రూ.1.82 కోట్లు,దాచారం-రామసముద్రం ప్రాంతానికి రూ.6 కోట్లు,గుమ్మడవెల్లి ప్రాంత పెద్ద చెరువుకు రూ.8.60 కోట్లు,వెంపటి ప్రాంత పెద్ద చెరువుకు రూ.2 కోట్లు,సంగేమ్-కేశవాపురం మధ్య కాజ్ వేకు రూ.1.16 కోట్లు చొప్పున ప్రతిపాదనలో వెల్లడించినట్లు తెలిపారు.వెలుగుపల్లి ప్రాంత చెట్టివాయి వాగు చెక్ డ్యామ్ కు రూ.1.89 కోట్లు,మోత్కూరు ప్రాంత బృందావన్ రిస్టోరేషన్ కు సంబంధించి రూ.1.32 కోట్ల ఫైల్ పెండింగ్‌లో ఉందని ఆయన ప్రతిపాదన ద్వారా మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని తెలిపారు. అంతేకాకుండా నూతనకల్ మండలం చివరి ప్రాంత ఆయకట్టు వరకు ఏర్పాటయ్యే లైనింగ్ ద్వారా నీళ్ల అందడం లాంటి విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అలాగే పక్కనే ఉన్న జనగామ జిల్లా చెన్నూరు ప్రాంత రిజర్వాయర్ నుండి నియోజకవర్గంలోని తొండ, మాలిపురం, ఈదులపర్రెతండ, తాటిపాముల, తదితర ప్రాంతాల వరకు దేవాదుల నీరు వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఇది ఇలా ఉంటే నియోజకవర్గంలో 44 గ్రామపంచాయతీలకు సొంత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.ఈ లెక్కన నియోజకవర్గ ప్రాంత అభివృద్ధికి సుమారుగా రూ.3 వేల కోట్లు ఖర్చు అంచనాకు వచ్చామని ఎమ్మెల్యే సామేలు వివరించారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన రోజున ఉద్యమ రథసారథితో కలిసి నడిచిన అతి కొద్ది మందిలో మందుల సామెల్ ఒకరు.తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ఆది నుంచి ఆకలింపు చేసుకున్నారు. రాజకీయంగా ఎన్నో ఎదురు దెబ్బలు చేదు అనుభవాలు చవిచూసిన ఆత్మస్థైర్యాన్ని కోల్పోని నాయకుడు సామెల్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామాన సొంత కేడర్ గల గొప్ప నాయకులు మందుల సామేలు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆది నుంచి అంతం వరకు ప్రతి రౌండ్ లోను మెజార్టీ సాధించి నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీ సాధించిన నాయకుడు మందుల సామెల్ అన్నారు.

మందుల సామేల్ రాజకీయ ప్రస్థానం

తుంగతుర్తి: మందుల సామేల్ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి టీఆర్ఎస్ పార్టీలో పనిచేసి తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమ వ్యాప్తికి, పార్టీ పటిష్టతకు కృషి చేశాడు.ఆయన 2001లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పని చేస్తూ 2001-05 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా, 2005లో బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమితుడై 2014 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగాడు. 2008లో పునర్విభజన తర్వాత తుంగతుర్తి ఎస్సీకి రిజర్వ్ అయ్యింది దీంతో ఆయనను తుంగతుర్తి ఇన్చార్జిగా నియమించారు. ఆయనకు 2009లో ఎమ్మెల్యేగా టికెట్ ఖాయమన్న సమయంలో టీడీపీ-బీఆర్ఎస్ పొత్తుల్లో భాగంగా సీటును టీడీపీకి కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఆశించగా గాదరి కిశోర్‌కుమార్‌కు టికెట్ దక్కడంతో, సామేల్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని కేసీఆర్ చెప్పడంతో ఆయన గెలుపులో కీలకంగా పనిచేశాడు. ఆయన ఆతరువాత రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేశాడు.మందుల సామేల్ 2016 అక్టోబరు నుండి 2021 వరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా పనిచేశాడు.ఆయన 2018లోనూ ఎమ్మెల్యే టికెట్ ఆశించగా అప్పుడు సిట్టింగ్‌లకే టికెట్ ఇవ్వడంతో 2018లోనూ కిశోర్ కుమారే టికెట్ సాధించి విజయం సాధించాడు.2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వాలని కోరగా 2023 జూన్ 29న తిరుమలగిరిలో జరిగిన నియోజకవర్గ ప్రగతి నివేదన సభలో కిశోర్‌కుమార్‌కే టికెట్ అని కేటీఆర్ ప్రకటించడంతో అసంతృప్తితో ఉన్న సామేల్, కేటీఆర్ ప్రకటనతో కలత చెంది జూన్ 30న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశాడు. మందుల సామేల్ సెప్టెంబరు 17న హైదరాబాద్‌లో టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ పై 51094 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై, డిసెంబర్ 9న ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశాడు.

అభివృద్ధి సంక్షేమమే.... లక్ష్యంగా మందుల

కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్



తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మందుల కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ వైసీపీ సుంకరి జనార్దన్ అన్నారు. శాసనసభ్యులు మందుల సామేలు పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్ల పాటు ఉద్యమాన్ని నడిపి స్థానికుడిగా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన తిరిగి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన మందుల సామేలుకు తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రజా ధారణ, ప్రజాబలం, మంచితనం, ప్రజలతో ఉన్న అనుబంధం, కార్యకర్తల్లో ఉన్న ప్రేమ అభిమానాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇవ్వడంతో 10 సంవత్సరాలు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకతతో అరాచక పాలనకు విసుకు చెంది అధికార పార్టీ అభ్యర్థి పై తీవ్ర వ్యతిరేకతతో ప్రజలు ఓట్ల రూపంతో ప్రజలు ఏకపక్షంగా వ్యవహరించి మందుల సామ్యులకు 51వేల పైచిలుకు ఓట్లతో నియోజకవర్గంలో మునుపెన్నడు లేనివిధంగా భారీ మెజార్టీ ఇచ్చారన్నారు. గెలిచిన నాటి నుండి తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా బీటీ రోడ్ల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీ, మున్సిపాలిటీల అభివృద్ధి, కళాశాలల మంజూరు లాంటి అభివృద్ధి పనులతో నియోజకవర్గాన్ని ప్రగతి పథం వైపు నడిపిస్తున్నారన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు 3000 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేసి రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి అందజేశారన్నారు. వాటిలో సాగునీటిపరమైన వాటికి తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తుంగతుర్తి మండలం రుద్రమ చెరువుని రిజర్వాయర్ గా,శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువల లైనింగ్ కోసం 270 కోట్లు, అడ్డ గూడూరు మండలం ధర్మారం చెరువుకు ఆరు కోట్లు, ఆలేరు రివర్ కొండగడుపుల ప్రాంతాలకు 1.82 కోట్లు, దాచారం రామసముద్రం ప్రాంతానికి 6 కోట్లు, గుమ్మడవెల్లి పెద్ద చెరువుకు 8.60కోట్లు, వెంపటి పెద్ద చెరువుకు 02కోట్లు,సంగెం కేశవపురం మధ్య వే కు 1.16కోట్లు, వెలుగుపల్లి ప్రాంత చెట్టివాయి వాగు చెక్ డ్యాంకు 1.89కోట్లు, మోత్కూర్ ప్రాంత బృందావన్ రెస్టారెంట్ కు 1.32కోట్లు ఫైల్ పెండింగ్‌లో ఉందని ప్రతిపాదన ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారన్నారు. అంతేకాకుండా నూతనకల్ మండలం చివరి ప్రాంత ఆయకట్టు వరకు ఏర్పాటు అయ్యే లైనింగ్ ద్వారా నీళు అందడం లాంటి విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే జనగామ జిల్లా చెన్నూరు ప్రాంత రిజర్వాయర్ నుండి నియోజకవర్గంలోని తొండ, మాలిపురం, ఈదులపర్రే తండా, తాటిపాముల తదితర ప్రాంతాల వరకు దేవాదుల నీరు వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించారన్నారు. నియోజకవర్గంలో 44 గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారని సుమారుగా మూడు వేల కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు అందించి తుంగతుర్తి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్న అభివృద్ధి ప్రదాత మందుల సామేలుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

రామన్నపేట లయన్స్ క్లబ్ జిల్లాకే తలమానికం

- లయిన్స్ క్లబ్ ఇన్సులేషన్ అధికారి గోలి అమరేందర్‌రెడ్డి
- లయిన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గుర్రం ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామీణ ప్రాంతంలో రామన్నపేట లయిన్స్ క్లబ్ చేస్తున్న సేవలు ఉమ్మడి నల్గొండ జిల్లాకే తలమానికమని లయిన్స్‌క్లబ్ జిల్లా ఇన్సులేషన్ అధికారి గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక లయిన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక లయిన్స్‌క్లబ్ ఏర్పాటై 20 ఏండ్లు పూర్తి చేసుకోవడం అభినం దనీయ మన్నారు



.గ్రామీణప్రాంతంలోని పేదప్రజలకు, విద్యార్థులకు లయిన్స్‌క్లబ్ సేవలు చేస్తూ అభివృద్ధి పథంలో కొనసాగుతుందని కొనియాడారు. సేవలు మరింతగా విస్తృతపర్చాలని సూచించారు.రామన్నపేట లయిన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా గడ్డం ఇంద్రసేనారెడ్డి, ప్రధానకార్యదర్శిగా బోయగాలయ్య, కోశాధికారిగా డాక్టర్ పనకంటిభాస్కరరావు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో డీవీజీ కేవీ.ప్రసాద్, జిల్లా కార్యదర్శి శివశంకర్ సింహాద్రి, జిల్లా కోశాధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా ప్రతినిధులు అనంతరెడ్డి, ఆమంచిరాజలింగం, సిరిగిరెడ్డిసంజీవరెడ్డి, రేపాలమదన్మోహన్, యాపాలకృష్ణారెడ్డి, జినుకలప్రభాకర్, ఎడ్లమహేందర్ రెడ్డి, మేక అశోకొరెడ్డి, బొడ్డు వెంకటేష్, గుత్తా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



రాజపేట: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్‌కు చెందిన ప్రతినిధులు నాయకులు ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు సుమారు 500 మందికి పైగా శనివారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి సమక్షంలో, ఎన్నికల ముందు నుండి మండల ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న తన మార్కు రాజకీయం చూపుతున్న బీర్ల శంకర్ పర్యవేక్షణలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి శనివారం భారీగా చేరికలు గెస్ట్‌హౌజ్‌లో జరిగాయి. కాంగ్రెస్‌లో చేరిన వారిలో గొల్లపల్లి రాంరెడ్డి, ఆర్కాల గాల్‌రెడ్డి, కాయితి శ్రీనివాస్‌రెడ్డి, రేగు సిద్ధులు, మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్, నకిర్తి కనకరాజు, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, కలకోటి జంపయ్య, పుల్లంగారి సిద్దయ్య, బిల్ల శ్రీనివాసులు, బెడిద రాము, రేగు అనిల్, కోయ బాలరాజు, పెద్దోళ్ల కార్తీక్ ఉన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రజల ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ వారందరూ నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డితో పాటు బీర్ల బ్రదర్స్ అయిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాష్ట్ర సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్ లను ఘనంగా స్వాగతం పలికి శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బొందుగులలో సీసీరోడ్డును ప్రారంభించారు, విద్యార్థులకు ఓ స్వచ్ఛంద సంస్థ అందించిన బియ్యం అందజేశారు. ఓ చర్చిని కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు బాలరాజు గౌడ్, నమిల కేదారిగౌడ్, పాండవుల బసవరాజుగౌడ్, యువజన విభాగ0 అధ్యక్షులు ఇంజ నరేష్, అంకతి బాలయ్య, ఆడెపు శ్రీశైలం, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, బల్ల యాదేశ్, నాగిర్తి రాజిరెడ్డి, బొద్దుల నగేష్, కరాటేబాలు, తాజా మాజీ ఉపసర్పంచ్ నర్సింహులు, మాజీ సర్పంచ్ ఇస్తారు, కాకల భరత్, నరిశెట్టి కనకయ్య,మాడోత్ విఠల్‌నాయక్, బిర్రులవన్, కాసోజు బ్రహ్మం, బత్తినిసుధాకర్, కళ్లెంపాండు, రంగ నరేష్‌గౌడ్, చల్లూరు బొంత సుధాకర్, ఆకిరెడ్డి రమేష్, బింగి రమేశ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కాలే సుమలత, మసిరెడ్డి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని శేరిగూడెం, చిమిర్యాల వంటి మారుమూల గ్రామాలకు వెంటనే బస్సుసౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జహంగీర్ కోరారు.శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆ గ్రామాలలో నిర్వహించిన ప్రజా సమస్యల అధ్యయన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.గ్రామానికి బస్సు సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు.శేరిగూడెం గ్రామం నుండి నాగంవారిగూడెం వరకు బీటీరోడ్డు నిర్మించాలన్నారు.రేషన్‌కార్డులు,పింఛన్లు,ఇళ్లు లేనివారు అనేకమంది ఉన్నారన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారంటీలలో రుణమాఫీ, రైతుబంధు,మహిళలకు రూ. 2500లు, వంటగ్యాస్ సబ్సిడీ వంటివి వెంటనే అమలు చేయాలని ప్రజలు కోరారు. గ్రామములోని మిగిలినసీసీరోడ్లు వేయాలని,ప్రాథమిక పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమములో జిల్లా కమిటీసభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి,మండలకమిటీసభ్యులు కర్నాలభిక్షం,శాఖకార్యదర్శి గుంటోజు సుదర్శనాచారి, కార్యకర్తలు సీహెచ్.గాలయ్య,బద్దం మల్లారెడ్డి,బండారు మల్లారెడ్డి,కర్నాలసత్తయ్య,వి.భస్వారెడ్డి,వి.నర్సిరెడ్డి,సురుకంటిసత్తిరెడ్డి, తుమ్మల జంగారెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి, గుంటోజు వెంకటాచారి,గుంటోజు కృష్ణయ్య, మెరుగు మల్లేష్,బద్దం నర్సిరెడ్డి,జగన్, నర్సింహ, వర్దం యాదయ్య,ముడుపు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

చౌటుప్పల్‌రూరల్: గ్రామాల్లో నెలకొన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవి సైదులు ,జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి కోరారు.శనివారం మండలంలోని పంతంగి, అంకిరెడ్డిగూడెం, ధర్మోజిగూడెం గ్రామాల్లో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నామమాత్రపు నిధులు కేటాయించి అభివృద్ధిని మరిచిపోయి పరిపాలన సాగించిందని విమర్శించారు.పంతంగి గ్రామంలో 10 సంవత్సరాల కింద శంకుస్థాపన చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాలు, గత శాసనసభ్యులుగా ఉన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన గౌడ సంఘం కమ్యూనిటీహాలు,కూరగాయల మార్కెట్ యార్డు నేటికీ పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అంకిరెడ్డిగూడెం గ్రామంలో 50 పైగా కుటుంబాలకు రేషన్‌కార్డులు,ఆధార్ కార్డులు లేక ఇళ్లస్థలాలు లేక గుడిసెలు వేసుకుని పేదలు జీవనం సాగిస్తున్నారన్నారు.ధర్మోజిగూడెం గ్రామంలో సీసీరోడ్లు, డ్రయినేజీలు నిర్మాణం చేపట్టినా రాత్రి పూట ఇళ్లలోకి పాములు వస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యులు చీరిక అలివేలు, నాయకులు అంతటిఅశోక్, రత్నం శ్రీకాంత్,మహేష్,యాదయ్య,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొండగడప నుండి బుజిలాపురం వరకు బీటీ రోడ్డు వేయాలి

మోత్కూర్ : కొండగడప నుండి బుజిలాపురం లక్ష్మీనర్సింహస్వామి గుడి వరకు బీటీరోడ్డు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుజిలాపురం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.కొండగడప నుండి బుజిలాపురం వరకు బీటీరోడ్డు వేయడం వల్ల నల్లగొండ, నార్కట్‌పల్లికి వెళ్లే వారికి దాదాపు 8 కిలోమీటర్లు దూరం తగ్గుతుంద న్నారు.ఆర్అండ్‌బీ అధికారులు సర్వే నిర్వహించి తగిన నిధులు కేటాయించాలని కోరారు . గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని, దోమల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో డ్రయినేజీ నిర్మించాలని, అన్ని విధులలో సీసీ రోడ్లు వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, టౌన్ కమిటీ సభ్యులు చింతల కృష్ణారెడ్డి, మాంద్ర చంద్రయ్య, మల్లయ్య, రాములు, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



తాడువాయిలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని తాడువాయి గ్రామంలో శనివారం వైద్య ఆ రోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండడంతో వ్యాధులు వ్యాపిస్తున్నాయని తెలిపారు. గ్రామంలో వారం రోజుల నుండి ఇంటింటి సర్వే నిర్వహించి రక్తనమునాలను సేకరించి వైద్య సేవలంది స్తున్నట్టు తెలిపారు.గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.వైద్యశిబిరం ఆదివారం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖన డాక్టర్లు వైష్ణవి, వినయ్‌కుమార్, పీహెచ్ ఎన్ శారద, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, లింగయ్య ఏఎన్ఎంలు సంగెపు సుచరిత, నాగమణి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

ఆదివారం | జులై 14, 2024 | www.navatelangana.com

కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

కౌలు రైతులను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీనులు డిమాండ్ చేశారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శనివారం ఆసంఘం ఆధ్వర్యంలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. సాగు చేసే రైతులకు వయసుతో నిమిత్తం లేకుండా రైతు భీమా, ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, మండల నాయకులు సుర్కంటి బుచ్చిరెడ్డి, లడే శ్రీను, మురాల అంజయ్య బైరగొండి శివయ్య, లింగయ్య, బైరగొండి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని కోరుతూ, కోమటిరెడ్డి యూత్ వింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. 08 కొబ్బరికాయలు కొట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరుపేద ప్రజలకు ఆర్థికసాయం అందిస్తారని, ఆపదలో ఉన్న కార్యకర్తలని ,విద్యార్థులని ఆదుకుంటారని, మంత్రి పదవి వచ్చినట్లయితే పేద ప్రజలకు మరింత సేవ చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేతన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్



నవతెలంగాణ-కట్టంగూర్

ప్రభుత్వం చేనేత పట్ల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి కరువై అప్పుల భారం మోయలేక ఆత్మహత్య చేసుకున్న పవర్ లూమ్ కార్మికుడు ఏల శంకరయ్య కుటుంబానికి రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూరు మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్న మరమగ్గం కార్మికుడు ఏల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత కార్మికుల బట్టలకు మార్కెట్ లేక ఉపాధి కరువై అప్పుల భారంతో ఎనిమిది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికులకు గతంలో ప్రకటించిన పథకాలు త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్ర చేనేత బీమా అమలు చేయాలని, ప్రభుత్వమే పేరుకుపోయిన వస్త్రాల నిలువలను కొనుగోలు చేసి కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఏల శంకరయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, కూతురు, కుమారుడి చదువులకు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు బొమ్మ రాములు, గంజి శంకరయ్య బొమ్మ ప్రసాద్ ఉన్నారు.

ఉపాధి హామీలో అవకతవకలు ఉండొద్దు

- డీఆర్‌డీఏ అస్టెంట్ పీడీ నవీన్ కుమార్



నవతెలంగాణ-పెద్దవూర

ఉపాధిహామీలో అవకతవకలు ఉండకూడదని డీఆర్‌డీఏ అసిస్టెంట్ పీడీ నవీన్‌కుమార్ అన్నారు. ఉపాధి హామీ 13వ విడత సామాజిక తనిఖీలో భాగంగా శనివారం ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలకు సంబంధించి ఏయే పనులు చేపట్టారు.. ఎంత ఖర్చు చేశారో వివరంగా ప్రతి పనికి సంబంధించిన నివేదికలను చదివి వినిపించారు. ఏప్రిల్ 2023-24మార్చి వరకు మండలంలోని 26 పంచాయతీలలో రూ. 5,96,09629 పనులు జరిగాయి. గుర్తించిన పనులపై ఖర్చు చేసినట్లు వారు సభ వేదిక మీదుగా ప్రజలకు,ప్రజా ప్రతినిధుల సమక్షంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరిగిన పనులపై ఆరా తీయడం జరిగిందని , ఎక్కడైతే పనులు జరిగాయో ఆపనుల వద్ద పనులకు సంబంధించిన నేమ్ బోర్డులు, ఏమయ్యాయని ఉపాధి సిబ్బందిని నిలదీశారు. చాలా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు జాబ్ కార్డులు ఎందుకు జారీ చేయలేదని పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో15 మంది 68 రోజులు పనులకు హాజరైతే 40 రోజులకే చెల్లించారని చెప్పారు. 28 రోజుల డబ్బులు రికవరీ చేయాలని సామాజిక తనిఖీ అధికారులు తెలిపారు. ఎంబీఎం చేసిన పనికంటే రూ. 12,413 ఎక్కువ వచ్చాయని అవి ఆన్ లైన్ ప్రాబ్లమ్ వల్ల తప్పులు జరిగాయని సభా ముకంగా తెలిపారు. పద్ధతులు మార్చుకోకపోతే చర్యలు తప్పవని తెలిపారు.చాలా గ్రామాల్లో చేసిన పనులలో కొలతల్లో తేడాలు ఉన్నాయని, మస్టర్ ముగిశాక కూడా చెల్లింపులు జరిపారని, కొన్ని గ్రామాలలో ఎంబీ కాకుండా పేమెంట్స్ జరిగాయని సభాదృష్టికి తీసుకువచ్చారు.పనులకు ముందు తర్వాత కొలతలు లేకుండానే చెల్లింపులు జరిగాయని తెలిపారు.సంతకాలు చేయక కొన్ని, ఉపాధి నిధులు నిల్చిపోయాయని సామాజిక తనిఖీలో తేలింది.ముఖ్యంగాగిరిజన తండాలలో చేసిన పనుల్లో అక్రమాలు జరిగాయని తేలింది. వాటిని వెంటనే రికవరీ చేయాలని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహమ్మద్ అఫీస్ ఖాన్ అధ్యక్షతన జరిగిన తనిఖీ లో జిల్లా బిజిలెన్స్ అధికారి వేణు గోపాల్ రావు, అబుడ్స్ మెన్ అధికారి గౌరీ, అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఏపీఓ వెంకటేశ్వర్లు,నర్సిహమ్మా చారి,ఈ సీకొండలు, ఎస్ఆర్ పీ వెంకన్న ఫీల్డ్ అసిస్టెంట్ లు, టెక్నీకల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలని ధర్నా



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పట్టణపరిధిలో నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రెటెడ్ మార్కెట్‌ను అందుబాటులోకి తెచ్చి వీధి వ్యాపారులకు కేటాయించాలని శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు ఏవీ.కిరణ్ కుమార్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, పార్టీమండల అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రభుత్వ గెస్ట్‌హౌస్ సమీపంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.8 కోట్ల నిధులతో పేద, వీధి వ్యాపారుల కోసం సమీకృత మార్కెట్ యార్డ్‌ను నిర్మాణం చేసి ప్రారంభం చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 8 నెలలు గడుస్తున్నా.. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మార్కెట్‌ను పట్టించుకోక పోవడం తో వీధి వ్యాపారులు రోడ్డున పడ్డారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, మాజీ చైర్మెన్ పెంట నర్సింహ, అతికం లక్ష్మీ నారాయణ, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, చెన్న మహేష్, పంగరెక్కల స్వామి, ఇట్టబోయినగోపాల్, తాడెం రాజశేఖర్, మైనారిటీ నాయకులు ఖాజాఅజీమోద్దీన్, ఇక్బాల్ చౌదరి, అబ్దుల్ నయీమ్, మజహర్, కాజామ్, బబ్లూ, ముజీబ్, అంజద్అలీ, యువనాయకులు నాగారం సూరజ్ పాల్గొన్నారు.



నాగులకుంటను సుందరీకరణ చేయాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ -చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని నాగులకుంటను సుందరీకరణ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ డిమాండ్‌చేశారు. శనివారం ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పార్టీ నాయకులతో కలిసి నాగులకుంటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగులకుంట అభివృద్ధి విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నాగులకుంటను సుందరీకరణ చేయడానికి దివీస్ కంపెనీ వారు కోటి 20 లక్షల రూపాయలు కేటాయించినట్టుగా అభివృద్ధికి సంబంధించి ఒక ఫ్లెక్సీ ఏర్పాటుచేసి ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నాగులకుంట అభివృద్ధి కాకుండా మురికికాల్వ నీరు కుంటలోకి రావడంతో ఈ ప్రాంతం ఈగలు, దోమలు, వాతావరణ కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాలకవర్గం దివీస్ కంపెనీ కేటాయించిన నిధులతో నాగులకుంటను అభివృద్ధి చేసి సుందరీకరణ చేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, గోశిక కరుణాకర్, భావండ్లపల్లి స్వామి, బొమ్మకంటి కృష్ణ, నాయకులు తొర్పునూరి మల్లేశ్, వీరమల్ల యాదయ్య, చొల్లేటి శ్రీనివాస్‌చారి, సుర్వి వెంకటేశం, బత్తుల జయమ్మ, దాసరి శివప్రకాశ్, అనసూయ, బత్తుల రమేశ్, భావండ్లపల్లి భిక్షపతి, ఎస్‌కె.బాబు, ఈసం గాలయ్య పాల్గొన్నారు.



చేనేత చిటికి పరిశ్రమపై అధ్యయనం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

రాష్ట్ర చేనేత జన సమీక్ష ఆధ్వర్యంలో పోచంపల్లిలో చేనేత చిటికి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే .శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం అధ్యయనం చేసింది.ఇందులో భాగంగా భాగంగా కొయ్యలగూడెం, నారాయణగిరి, గట్టుపల్, పుట్టపాక, చండూరు చేనేత గ్రామాలను సందర్శించి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేశారు. చేనేత అధ్యయన బృందంలో ప్రతినిధులుగా మాచర్ల మోహన్‌రావు, కేజే రామారావు, తడక యాదగిరి, చింతకింది రమేష్ ఉన్నారు. ప్రధాన సమస్యలు చేనేత నిల్వలను ప్రభుత్వం కొనుగోలుచేయాలని కొనుగోలు చేయాలని తెలిపారు.లేకపోతే కార్మికులకు నెలకు 15 రోజులు పని దొరికే విధంగా ఆత్మహత్య నివారించడానికి చేనేత కార్మికులకు ఆదుకోవాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తృప్తి పథకంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 2023 సెప్టెంబర్ నుండి ఉన్న బకాయిలను చెల్లించాలి , చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. నూలుపై 40 శాతం సబ్సిడీ అందించాలని, చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని, చిటికెల డూప్లికేట్ వస్త్రాలను నిషేధించాలని, చేనేత రిజర్వేషన్ చట్టంఅమలు చేయాలని అధ్యయనంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలే భిక్షపతి, చిక్క కృష్ణ, బసవలింగం, కర్నాటి పురుషోత్తం, వేషాలుమురళి,గజ్జెల రామకృష్ణ పాల్గొన్నారు.

శివసేనరెడ్డికి సన్మానం

నవతలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డిని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ శనివారం గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేగూరిబాలు, యువజన కాంగ్రెస్ బీబీనగర్ మండల అధ్యక్షులు ఆలేటి రామకొండల్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పిల్లి సాయికుమార్, సాయి పాల్గొన్నారు.



నేతన్న కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

పనులు లేక, అప్పులపాలై, పూటగడవక, నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న ఏలే శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ విధానాల వల్ల చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.పనులు లేక, పూట గడవక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.కార్మికులకు పని కల్పించడంతో పాటు, చేనేత సంక్షేమానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛ మిర్యాలగూడ అందరి బాధ్యత

- మున్సిపల్ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



స్వచ్ఛ మిర్యాలగూడ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఈదులగూడెం హౌసింగ్ బోర్డ్ ఆయా వార్డులలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులతో కలిసి మురికి కాలువలను శుభ్రం చేసి, చెత్త చెదారం తొలగించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని చెప్పారు ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో, పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి వారంలో మూడు రోజులపాటు బాధ్యత కార్యక్రమం చేపట్టి స్వచ్ఛ మిర్యాలగూడగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి బండి యాదగిరి రెడ్డి మంత్రాల రుణాల్ రెడ్డి, చల్లా నాగమ్మ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి గార్ల పాటి శేఖర్ రెడ్డి, సతీష్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అశోక్ నగర్‌లో..

పట్టణంలోని అశోక్ నగర్ లో స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరై పాజిటివ్ కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారంలో మూడు రోజులపాటు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొహమ్మద్ ఇలియాజ్, నిరంజన్ రెడ్డి, పొదిలా వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, ఎండి అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఘనంగా జగన్నాథ రథయాత్ర

హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మెన్

భక్తి వేదాంత ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. స్థానిక పోస్ట్‌ఆఫీస్ నుండి పట్టణంలోని ప్రధాన వీధులలో రథయాత్ర నిర్వహించారు పరమహంస ప్రభుజి రథయాత్రను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ ప్రారంభించారు. యాత్రలో మంగళ హారతులు, పూజలు, కీర్తనలు, అన్నదానం చేశారు. భక్తిశ్రద్ధల నడుమ రథయాత్ర ముగిసింది.



మర్రూరులో వనమహోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మార్రూర్ గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో శనివారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఈత, ఖర్జూర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా మహేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని తొండలవాయ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బింగి మహేష్ జన్మదిన వేడుకలు. శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజి సర్పంచ్ బింగి కొండయ్య షాపల్లి మాజీ సర్పంచ్ సిద్ధ గొని స్వామి గౌడ్, కాంగ్రెస్ నాయకులు సత్తయ్య, రేగట్టే నరసింహారెడ్డి, పశుపతి, శంకర్, శ్రవణ్ పాల్గొన్నారు.

ధరణితో.. కుస్తీ

- రాత్రి వరకు ఆఫీసులోనే రెవెన్యూ అధికారులు
- పాత సమస్యలకు పరిష్కారం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భూ సమస్యల పరిష్కారం కోసం.. రైతులు పడుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో తప్పుగా నమోదై ఉన్న సమస్యలను పరిష్కార దిశగా చర్యలు చేపట్టింది. సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ధరణితో కుస్తీ పడుతున్నారు. ఆరు మాసాలుగా ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్న రెవెన్యూ అధికారులు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలపై క్షేత్రస్థాయిలో తహసీల్దార్ నుంచి మొదలుకొని ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేస్తున్న అర్జీలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు సమిష్టిగా పనిచేస్తున్నారు. రాత్రి వరకు ఆఫీసులోనే ఉంటూ సరిచేస్తున్నారు. అధికారులు గ్రామాల వారిగా , రైతుల వారిగా అర్జీలలో ఉన్న సమస్యను ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి విచారించి సాయంత్రం వేళల్లో రోజు వారిగా ఆన్లైన్ ద్వారా పరిష్కారం చూపుతూ ఉన్నత అధికారులకు రిపోర్ట్ పంపించే క్రమంలో రాత్రి పది గంటల వరకు ఆఫీసులోనే విధులు నిర్వహిస్తున్న తీరు కనిపిస్తుంది.

పాత సమస్యలకు పరిష్కారం

ధరణి పాస్ పుస్తకాల్లో పేర్లు తప్పుగా నమోదు కావడం, సర్వే నెంబర్లలో భూములు, ఎక్కువ తక్కువగా కొలతల్లో తేడాలు నమోదు అయినవి. వారసత్వంగా వచ్చిన భూములు భూ పంపకాల పాత సమస్యలకు పరిష్కార దిశగా అధికారులు కుస్తీ పడుతున్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామస్థాయిలో అధికారులు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్ పర్యటించి విచారించి సమస్య తీవ్రతను బట్టి ఎవరి స్థాయిలో పరిష్కారం జరుగుతుందో ఆ దిశగా పాత సమస్యలకు మోక్షం లభించే విధంగా కృషి చేస్తున్నారు.

ఫుడ్ కోర్ట్ యజమానికి రూ.5వేల పెనాల్టీ

- హోటళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్




నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో గల రాయల్ ఫుడ్ కోర్ట్ పరిసరాలతో పాటు లోపల అపరి పరిశుభ్రంగా ఉండడంతో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసు ఆదేశాల మేరకు శానిటేషన్ అధికారులు, జవాన్లు, సిబ్బంది తనిఖీ చేసి ఫుడ్ కోర్టు యాజమాని జానీపాషాకు రూ.5వేల పెనాల్టీ వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో హోటల్స్ యాజమాన్యాలు,పెట్టి వెండర్స్ వ్యాపారం చేసే వారు తమ పరిసరాలను ,హోటల్స్ లోపల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మురిగి ,పులిసి పోయిన, నిల్వ ఉంచిన పదార్థాలను వాడిన అట్టి హోటల్స్‌ను సీజ్ చేయడంతో పాటు భారీ మొత్తంలో పెనాల్టీలు వేయడం జరుగుతుందని హెచ్చరించారు. హోటల్స్ చుట్టూ పక్కల వారికి ఇబ్బంది కలగ కుండా వ్యాపారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్‌లు సారగండ్ల శ్రీనివాస్ , బూర సతీష్,హెల్త్ అస్సిటెంట్ మాస్కపురం సురేష్, జవాన్లు మొలకలపల్లి పరుశురాములు, పిడమర్తి ప్రసాద్ ,దండు ఉపేందర్, జి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

డ్రీమ్ రోల్ చేశా..



నభా నటేష్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఈనెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో హీరోయిన్ నభా నటేష్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'డైరెక్టర్ అశ్విన్ రామ్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా బాగా నచ్చింది. నా క్యారెక్టర్ ఇంకా బాగా నచ్చింది. ఇది చాలా ఛాలెజింగ్ రోల్. ఇప్పటివరకూ ఇలాంటి రోల్ చేయలేదు. స్ప్లిట్ పర్సనాలిటీ ఉన్న ఈ పాత్రని పెర్ఫార్మ్ చేయడం చాలా సవాల్‌గా అనిపించింది. మొత్తానికి నా డ్రీమ్ రోల్ చేయటం చాలా ఆనందంగా ఉంది. కామెడీ, లవ్ స్టోరీ ఎంటర్‌టైనర్‌లో ఇలాంటి క్యారెక్టర్ పెట్టడం చాలా ఆసక్తికరంగా అనిపించింది. మంచి కథ కోసం ఎదురుచూస్తున్న సమయంలో వచ్చిన అద్భుతమైన స్క్రిప్ట్ ఇది. బేసిగ్గా నేను ఎంటర్‌టైనింగ్‌గా ఉండే రోల్స్‌ని పిక్ చేయడానికి బాగా ఇష్టపడతాను. చిన్నప్పటినుంచి ఫన్ అండ్ ఎంటర్టైనింగ్ సినిమాలు చూస్తూనే పెరిగాను. ఫన్, లవ్, ఫ్యామిలీ డ్రామా, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ ఉన్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ ఇది. ప్రియదర్శితో కలిసి వర్క్ చేయడం చాలా బావుంది. మాఇద్దరి మధ్య నడిచే కథ. నా యాక్షన్‌కి ఆయన రియాక్షన్ చాలా ఇంపార్టెంట్. మా కెమిస్ట్రీ అద్భుతంగా వర్క్ అయ్యింది. తన కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది. డైరెక్టర్ అశ్విన్ రామ్ చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. చాలా అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. తను ఈ సబ్జెక్ట్‌ని హ్యాండిల్ చేసిన విధానం అద్భుతం. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతలు సినిమాకి కావాల్సిన ప్రతీదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు'.



ఈ సక్సెస్ రామోజీరావుకి అంకితం

సోనియా సింగ్, పవన్ సిద్దు లీడ్ రోల్స్‌లో వినోద్ గాలి దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ 'శశి మధనం'. హరీష్ కోహిర్కర్ నిర్మించారు. ఇటీవలే ఈటీవీ విన్‌లో రిలీజైన ఈ వెబ్ సిరీస్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సూపర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో హీరోయిన్ సోనియా సింగ్ మాట్లాడుతూ,'నా టీవీ కెరీర్ ఈటీవీతో మొదలైంది. మళ్ళీ ఈటీవీ విన్‌లో చేయడం చాలా ఆనందంగా ఉంది. మా సిరీస్‌ను ఇంత పెద్ద సక్సెస్ చేసిన అందరికీ థ్యాంక్స్. ఆడియన్స్ సబ్ స్క్రిప్షన్ తీసుకుని మరీ చూడటం సంతోషంగా ఉంది. హరీష్ లేకపోతే ఈ ప్రాజెక్ట్ ఉండేది కాదు. అలాగే నితిన్, సాయి కూడా చాలా సపోర్ట్ చేశారు. వినోద్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో వచ్చారు' అని తెలిపారు.

'ఈ సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. డైరెక్టర్ వినోద్ అద్భుతంగా తీశారు. ఈటీవీ విన్‌కి కృతజ్ఞతలు. మా నుంచి వచ్చే ప్రతి ప్రాజెక్ట్‌కి మీ సపోర్ట్ కావాలి' అని హీరో పవన్ సిద్దు చెప్పారు.

డైరెక్టర్ వినోద్ గాలి మాట్లాడుతూ,'మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ అంతా చాలా హార్డ్ వర్క్ చేశారు. మా నిర్మాత హరీష్‌కి థ్యాంక్స్. మొదటి నుంచి బలంగా నమ్మారు. మ్యూజిక్, డీవోపీ, ప్రొడక్షన్ డిజైనర్ ఇలా అందరూ అద్భుతంగా పని చేశారు. నటీనటులంతా చాలా సపోర్ట్ చేశారు. సిద్దు సోనియా చాలా కోపరేట్ చేశారు. ఈ సక్సెస్‌ని రామోజీ రావుకి అంకితం ఇస్తున్నాం' అని తెలిపారు.

ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ,'ఈ సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. గత నెలలో రామోజీరావు స్వర్గస్తులైనప్పుడు, మేము అంతా దిగులుగా ఉన్న తరుణంలో మాకొచ్చిన సక్సెస్ ఇది. ఇదొక మంచి ఎంగేజింగ్ కంటెంట్ అని నమ్మాం. మా నమ్మకం నిజమైంది. సబ్ స్క్రిప్షన్స్ వస్తున్నాయి. మేము పెట్టిన ఇన్వెస్ట్మెంట్ తొలి నెలలోనే రికవరీ అయ్యింది. సీజన్ 2 వర్క్ కూడా స్టార్ట్ అయ్యింది' అని అన్నారు.

నిర్మాత హరీష్ కోహిర్కర్ మాట్లాడుతూ,'ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే ఎంటర్‌టైనర్ ఇది. ఈ అవకాశం ఇచ్చిన ఈటీవీ విన్‌కి థ్యాంక్స్' అని చెప్పారు.

జస్ట్ ఏ మినిట్ రిలీజ్‌కి రెడీ



అభిషేక్ పచ్చిపాల, వినీషా జ్ఞానేశ్వర్

'ఏడు చేపల కథ' ద్వారా పరిచయమైన అభిషేక్ పచ్చిపాల హీరోగా, నజియా ఖాన్, వినీషా జ్ఞానేశ్వర్ హీరోయిన్లుగా రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్, సుధర్మ మూవీ మేకర్స్ పతాకాలపై తన్వీర్, ప్రకాష్ నిర్మిస్తున్న చిత్రం 'జస్ట్ ఎ మినిట్'.

యశ్వంత్ దర్శకత్వంలో కామెడీ, లవ్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 19న సినిమా విడుదలకు సిద్ధమైంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు తన్వీర్, ప్రకాష్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పని చేసాం. ఈనెల 19న రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులు సినిమా చూసి ఆదరించి, మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం' అని అన్నారు.

'ఈ సినిమా మొత్తం మంచి ఫన్ ఉంటుంది. డైరెక్టర్ యశ్వంత్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. మ్యూజిక్ డైరెక్టర్ బాజీ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకి హైలైట్. నిర్మాతలు చాలా బాగా సపోర్ట్ చేశారు. సినిమా ఎవరిని డిసప్పాయింట్ చేయదు' అని హీరో అభిషేక్ పచ్చిపాల చెప్పారు. దర్శకుడు యశ్వంత్ మాట్లాడుతూ,'నేను ఈ సినిమాకి కో డైరెక్టర్‌గా వచ్చాను. అనుకోని కారణాలవల్ల నిర్మాత తన్వీర్ నాకు దర్శకుడిగా అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రస్తుతం వస్తున్న సినిమాలతో పోలిస్తే ఆద్యంతం వైవిధ్యంగా ఉండే సినిమా ఇది' అని తెలిపారు.

రాజకీయ నేపథ్యంలో కార్యకర్త



మోక్షజ్ఞ సమర్పణలో నక్షత మీడియా అసోసియేషన్స్‌లో జిఎంఆర్ ప్రొడక్షన్ నిర్మిస్తున్న పొలిటికల్ మూవీ 'కార్యకర్త'.

ఈ సినిమా టైటిల్ అనౌన్సమెంట్ పోస్టర్ లాంచ్ వేడుక మాదాపూర్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు 'నాతో నేను' డైరక్టర్, జబర్దస్త్ శాంతి కుమార్ విచ్చేసారు. ఈ చిత్రంలో ఆదిత్య ఓం ముఖ్య పాత్రలో నటిస్తుండగా, శ్రీనివాస రెడ్డి టైటిల్ రోల్ చేస్తున్నారు.

శిరీష, విజయ, సుమన్ శెట్టి, శాంతికుమార్, షానీ, నారి సర్కార్, మధు తదితరులు ఇతర పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ పొలిటికల్ మూవీ సిరీస్‌కు జి.శ్రీనివాస్ కథను అందించగా, రాఘవ తిరువాయిపాటి స్క్రీన్‌ప్లే సమకూర్చటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు.

సరికొత్త ప్రేమకథ



కృష్ణ వంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో తాజాగా మేకర్స్ మూవీ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఆగస్ట్ 2న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా ఈ సినిమా రిలీజ్ కానుంది. టాప్ ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి.

బ్రహ్మాజీ, సుధ, ప్రమోదిని, వెంకటేష్ కాకమును, చైతన్య గరికిపాటి ఇతర ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి రచన – దర్శకత్వం :చిలుకూరి ఆకాష్ రెడ్డి, అసోసియేట్ నిర్మాత: విక్రమ్ జమ్ముల, డీవోపీ: ప్రేమ్ సాగర్, సంగీతం: శశాంక్ తిరుపతి, ఎడిటర్:జే సి శ్రీకర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ :గద్దల అన్వేష్, సాహిత్యం : చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రేష్ఠ, భరద్వాజ్ గాలి, డా.జి.సుమతి, సహ రచయిత : శ్రీకాంత్ మందుముల, ఆర్ట్ డైరెక్టర్ : రవిదర్.పి, స్టంట్ మాస్టర్ :వింగ్ చున్ అంజి, కొరియోగ్రఫీ : -వై. మెహర్ బాబా, అజ్జు.

హర్రర్ కామెడీతో యజ్ఞ



సుభాష్ రావ్ దేశ్ పాండే సమర్పణలో ప్రదీప్ రెడ్డి, శివ నాయుడు, గోవా జ్యోతి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'యజ్ఞ'. ఈ చిత్రంలో సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, చిట్టిబాబు, చెన్నకేశవనాయుడు, ఆవిష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రాన్ని ఆర్.ఆర్.మూవీ క్రియేషన్స్, రేణుక ఎల్లమ్మ ఫిలింస్ బ్యానర్స్ పై చిలుకోటి రఘురాం, చీలపల్లి విఠల్ గౌడ్ నిర్మిస్తున్నారు. హర్రర్ కామెడీ కథతో దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా పిఆర్‌కె ఫిలింస్ ద్వారా రిలీజ్‌కు రెడీ అవుతోంది.

తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ వేడుక ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది.

దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ మాట్లాడుతూ, 'ఈ సినిమాను కంప్లీట్ చేసేందుకు పెద్ద యజ్ఞమే చేశాం. మొదట సినిమా ప్రారంభించినప్పుడు ఉన్న ప్రొడ్యూసర్ షూటింగ్ టైమ్‌కు వెళ్లిపోయాడు. ఆ తర్వాత నేను బాధపడుతుంటే నా స్నేహితుడు రఘురాం, విఠల్, సుభాష్ రావు నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. క్యూబ్‌లు, యూఎఫ్‌లు చిన్న సినిమాలకు భారంగా మారుతున్నాయి. సెన్సార్ వాళ్ల వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయి. ఇవన్నీ దాటుకుని మూవీని రిలీజ్‌కు తీసుకురాబోతున్నాం. సినిమా హిట్ అయ్యి మా ప్రొడ్యూసర్స్‌కు డబ్బులు తీసుకురావాలి. హర్రర్ కామెడీ మూవీగా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది' అని తెలిపారు.

'మా సినిమాకు ప్రతాని రామకృష్ణ గౌడ్, లయన్ సాయి వెంకట్ సపోర్ట్‌గా ఉన్నారు. మా డైరెక్టర్ పట్టుదలగా మూవీని కంప్లీట్ చేశారు. నేను, రఘురాం నిర్మాతలమే అయినా మమ్మల్ని నడిపించేది సుభాష్ రావు. ఆయనకు కృతజ్ఞతలు. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం. అన్ని వర్గాల ప్రేక్షకులకు కావాల్సిన అంశాలన్ని ఈ చిత్రంలో పుష్కలంగా ఉన్నాయి. మా సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అని నిర్మాత విఠల్ గౌడ్ అన్నారు.

అంతటా అంబానీ ముచ్చటే

కోట్ల రూపాయల ఖర్చుతో కుమారుడి పెండ్లి వేడుకలు

దేశంలో ఆర్థిక అసమానతలపై జరుగుతున్న చర్చ
కొంత మంది చేతుల్లోనే దేశ సంపద
సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలుండాలి : ప్రభుత్వాలకు మేధావులు, ఆర్థిక నిపుణుల సూచన



అంబానీ కోట్ల రూపాయల ఖర్చు చేసి జరుపుతున్న ఈ గ్రాండ్ వేడుకలపై పలువురు మేధావులు స్పందిస్తున్నారు. సాంస్కృతిక వ్యాఖ్యాత సంతోష్ దేశాయ్ మాట్లాడుతూ.. ఈ ధోరణి భారత్‌ను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇలాంటి వేడుకలు చూస్తున్నపుడు ప్రజల్లో ఆర్థిక అసమానతలకు సంబంధించిన భావోద్వేగాలు ఉత్పన్నం కాక మానవని చెప్పారు. "పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. అనేక మంది ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఇందులో మహిళలు, చిన్నారులూ ఉన్నారు. ఇలాంటి తరుణంలో లక్షలాది మంది ప్రజలు తినడానికి తిండిని, ఉండటానికి ఇళ్లు, కట్టుకోవటానికి బట్టలు లేక ఇబ్బందులు పడుతున్నారు. అంబానీ కుమారుడి పెండ్లికి, కొనసాగుతున్న మారణహోమానికి మధ్య ఉన్న వైరుధ్యం రెండు విభిన్న ప్రపంచాలే. ఒకపక్క ప్రజలు పడుతున్న ఇబ్బందులు... మరోపక్క కోట్లాది రూపాయల ఖర్చుతో ఒక వ్యక్తి, ఆయన కుటుంబానికి చెందిన సంతోషమైన వేడుక.... ప్రస్తుతం ఈ రెండు సందర్భాలూ రెండు విభిన్న పరిస్థితులను ఆవిష్కరిస్తున్నాయి" అని విశ్లేషకులు చెప్తున్నారు.

న్యూఢిల్లీ : భారత్‌లో అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ చిన్న కుమారుడి పెండ్లి వేడుకలు తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. అంబానీ పుత్రుడి వివాహానికి ప్రపంచ నలుమూలల నుంచి అతిథులు హాజరయ్యారు. వాస్తవానికి ఈ పెండ్లి వేడుకలు గత కొన్ని నెలలుగా జరుగుతున్నాయి. ప్రతి సందర్భంలోనూ ప్రముఖుల హాజరుతో బాలీవుడ్ సినిమాలను సైతం మరిపించేలా కార్యక్రమాలు జరిగాయి. వేడుకల కోసం అంబానీ అక్షరాల రూ.5 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్టు కొన్ని కథనాలు వెల్లడిస్తున్నాయి. పెండ్లి వేడుకలు ప్రారంభమైనప్పటి నుంచి అనేక వార్తలు, మీమ్‌లు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. అంబానీ కుమారుడి పెండ్లి సమయంలోనే జియో నెట్‌వర్క్ చార్జీలను పెంచటం కూడా ఒకింత చర్చకు దారి తీసింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతీ రంగానికీ చెందిన పలువురు ప్రముఖులు ఈ వేడుకలకు హాజరవ్వటం అందరి దృష్టిని అటు వైపు మళ్లించేలా చేసింది. ఇక ప్రధాన స్రవంతి మీడియా అయితే ప్రజా సమస్యలను గాలి కొదిలి ఈ వేడుకలకు కనీవినీ ఎరుగని కవరేజి కల్పిస్తోంది.అయితే, ఈ పెండ్లి వేడుకలకు చేసిన ఖర్చు పైనే అంతటా చర్చ జరుగుతున్నది. ఆర్థిక అసమానతలు ఎంత తీవ్రంగా ఉన్నాయో ఇలాంటి ఘటనలు తెలియజేస్తున్నాయని కొందరు మేధావులు అంటున్నారు. కార్పొరేట్లు, బడా వ్యాపారవేత్తలకు ప్రభుత్వాలు సానుకూలంగా వ్యవహరించటం కారణంగానే ధనవంతులు ఇంకా ధనవంతులు అవుతున్నారని చెప్తున్నారు. దేశంలో లక్షలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలు తమ ఇండ్లలో కనీసం రెండు రోజులు కూడా వివాహాది కార్యక్రమాలను నిర్వహించలేకపోతున్న ప్రస్తుత తరుణంలో.. అంబానీ లాంటి 'సంపన్న వివాహ వేడుకలు' సామాన్య ప్రజలకు ఆశ్చర్యం కలిగించక మానవని అంటున్నారు.

అంబానీ కుమారుడి పెండ్లి వేడుకలు కొన్ని నెలలుగా జరుగుతున్న కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ఎన్నికలు జరిగాయి. ప్రజలు కొత్త ప్రభుత్వాలకు ఓటు వేశారు. భారత్ క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్‌ను గెలిచింది. విదేశీ సినిమాలతో పాటు భారతీయ సినిమాలు సైతం ఆస్కార్‌లు గెలుచుకున్నాయి. కొన్ని దేశాల మధ్య యుద్ధాలు మొదలై.. కొనసాగుతున్నాయి. ఈ యుద్ధాల్లో ప్రజలు కూడా మరణించారు. భారత్‌లో లక్షలాది మంది ప్రజలు కనీసం తిండికి సైతం నోచుకోలేకపోతున్నారు. పిల్లలకు పౌష్టికాహారం లభించటంలేదని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అయితే, దేశ సంపదంతా గుప్పెడు మంది చేతుల్లో పోగై ఉండటంతో దేశంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు.

అంబానీ ఇంట జరిగిన పెండ్లి వేడుకలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో నిరంతరం చక్కర్లు కొడుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా అంబానీ కుటుంబం వారు గత ఏడు నెలల్లో సగటున ప్రతి ఐదు వారాలకు ఒక ఈవెంట్‌ను నిర్వహించటం గమనార్హం. చివరగా, పెండ్లి తంతు ఈనెల 12న ముగిసింది. 14న గ్రాండ్ రిసెప్షన్ జరగనున్నది.

గాజా సేఫ్ జోన్‌పై ఇజ్రాయిల్ దాడి

- 71మంది మృతి,289మందికి గాయాలు
- హమాస్ మిలటరీ వింగ్ అధిపతే లక్ష్యం?

గాజా : గాజా దక్షిణ ప్రాంతంలో శనివారం ఇజ్రాయిల్ బలగాలు జరిపిన దాడుల్లో 71మంది చనిపోగా, వందల సంఖ్యలో గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. హమాస్ మిలటరీ విభాగ అధిపతిని లక్ష్యంగా చేసుకునే ఈ దాడులు జరిగాయంటూ ఇజ్రాయిల్ అధికారి ఒకరు తెలిపారు. అక్టోబరు 7 నాటి దాడులకు ముఖ్య సూత్రధారిగా భావిస్తున్న మహ్మద్ డెయిఫ్ కోసమే ఈ గాలింపు చర్యలని ఆ అధికారి చెప్పారు. చాలా ఏండ్ల నుంచి ఇజ్రాయిల్ మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో డెయిఫ్ వున్నాడు. గతంలో ఇజ్రాయిల్ జరిపిన అనేక హత్యా యత్నాల నుంచి కూడా తప్పించుకున్నాడు. అలాగే మరో హమాస్ అధికారి రఫా సలామా కోసం కూడా దాడి చేసినట్లు చెప్పారు. అయితే తాజాగా జరిపిన దాడుల్లో లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఇద్దరూ మరణించారా లేదా అన్న వివరాలు ఆ అధికారి వెల్లడించలేదు. కాగా, ఈ దాడుల్లో 289మంది మరణించారని పాలస్తీనా ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. చనిపోయిన వారిని, గాయపడిన వారిని సమీపంలోని నాసర్ ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు. ఉత్తర రఫా నుంచి ఖాన్ యూనిస్ వరకు మానవతా జోన్‌గా ఇజ్రాయిల్ ప్రకటించిన ప్రాంతం ముపసిలోనే ఈ దాడి జరిగిందని భావిస్తున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815